# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

బుధవారం 31, డిసెంబర్ 2025 | 16 పేజీలు








# ముక్కోటి..

# వైభవం



## భద్రాద్రిలో వైకుంఠ ద్వార వైభోగ దర్శనం

- వైకుంఠ రాముడిగా భక్తులను కటాక్షించిన భద్రాద్రి రామయ్య
- భద్రగిరిలో భూలోక వైకుంఠం
- ఉత్తర ద్వారంలో శ్రీరాముడి దర్శనం..
- భూలోక వైకుంఠాన్ని తలపించిన భద్రగిరి
- సీతా-లక్ష్మణ సమేతుడిగా విహరించిన రామయ్య..
- గరుడ, గజ, హనుమద్ వాహనాల శోభ
- ముక్కోటి దేవతల సాన్నిధ్యంలో పరమపవిత్ర వైకుంఠ ఏకాదశి ఘట్టం
- శ్రీరామ జయ రామ జయజయరామ నామజపంతో మారుమోగిన క్షేత్రం
- వేదఘోష, మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా అధ్యయనోత్సవాలు
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు..
- అధికార యంత్రాంగం పనితీరుపై భక్తుల ప్రశంసనీయం
- తిరువీధి సేవలో ఆకట్టుకున్న ఆల్వారులు, అండాలమ్మవారి వాహన సేవలు
- ప్రధాన ఘట్టాల విజయవంతం.. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ హర్షం

**భద్రాచలం, ప్రభాతవార్త :** దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు భక్తుల జయజయధ్వానాల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. వైకుంఠ ద్వార దర్శనంతో భక్తుల హృదయాలు పులకరించాయి. భద్రాద్రి రామయ్య వైకుంఠ రాముడిగా దర్శనమిచ్చిన ఈ మహోత్సవం భద్రగిరిని భూలోక వైకుంఠంగా మలిచింది.

బంగారు గరుధ వాహనంపై శ్రీమన్నారాయణుడు, స్వర్ణగజ వాహనంపై సీతామహా లక్ష్మి అమ్మవారు, పసిడి హనుమద్వాహనంపై లక్ష్మణస్వామి వార్లు భక్తుల జయ జయ ధ్వానాలతో మంగళవాయిద్యాలతో శ్రీస్వామి వారి అంతరాలయం నుంచి విహరిస్తూ మంగళవారం ఉదయం 5 గంటలకు వేదఘోష నడుమ వైకుంఠ ద్వారం ద్వారా భక్తజనులకు దర్శనమిచ్చిన దృశ్యం భూలోకంలో వైకుంఠాన్ని తలపించింది. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఈనెల 20వ తేదీ నుంచి

2వ పేజీలో...







## వైకుంఠ ఏకాదశి వేడుకలా..? స్థానిక ప్రజా ప్రతినిధి అనుచరుడి

# ఆర్భాటాల వేదికలా..?

**భద్రాచలంలో భక్తి కంటే భజనకే పెద్దపీట!**

**ఉత్తర ద్వారం వద్ద భక్తి మరిచిన వ్యవస్థ?**

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త**

శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత నియమనిష్టలతో జరగాల్సిన వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం, మంగళవారం తెల్లవారుజామున కొందరి అహంకార ప్రదర్శనకు వేదికగా మారింది. స్వామివారి పూజలు కొనసాగుతుండగానే, స్థానిక ప్రజాప్రతినిధి అనుచరుడు వేదికపై తిరుగుతూ చేసిన హంగామా భక్తి వాతావరణాన్ని అపహాస్యం చేసింది"మా వాళ్లను కవర్ చేయండి" – ఇది అభ్యర్థనా..? ఆదేశమా..?భక్తుల దర్శన కవరేజ్‌లో నిమగ్నమైన ఐ అండ్ పీఆర్



16 లో..

## ఉత్తరద్వారం ద్వారా పర్ణశాల

# రామయ్య దర్శనం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త**

దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ఉత్తర ద్వారం ద్వారా స్వామివారు మంగళవారం ఉదయం దర్శన మిచ్చారు శ్రీ వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో

## ముక్కోటి వైభవం..

(మొదటి పేజీ తరువాయి..)

అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన, అతి ప్రధానమైన శ్రీవైకుంఠ ఏకాదశి పరమపవిత్ర దినం సకల జగత్ కు సృష్టి స్థితి, లయ, కారకుడైన శ్రీమన్నారాయణుడికి ప్రతీ ప్రథమైన రోజు, సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించిన కాలం దేవతలకు బ్రహ్మముహూర్త కాలం అయిన ముక్కోటి దేవతలు తరలివచ్చి తరించే ఘట్టం ఉత్తరద్వార దర్శన మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. వేకువ జామునే భద్రాద్రి రాముడు సీత, లక్ష్మణ సమేతుడై ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చారు. భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో మంగళవాయిద్యాలు, వేదఘోష నడుమ తెరుచుకున్న వైకుంఠ ద్వారం భక్తులందరిని కనువిందు చేశాయి. తెల్లవారుజామున 4.30 నిమిషాల నుంచి శ్రీవైకుంఠ ఏకాదశి వైభవం (ప్రవచనం)ను అర్చకస్వాములు నిర్వహిస్తుండగా భక్తులందరూ భక్తి పారవశ్యంతో శ్రీస్వామి వారి దర్శనభాగ్యం కోసం ఎదురుచూస్తుండగా సరిగ్గా 5 గంటలకు వివిధ మంగళవాయిద్య ఘంటా వేద ఘోషా పురస్సరముగా వైకుంఠ ద్వారం తెరుచుకుంది. వైకుంఠ ద్వారం నుంచి భద్రాద్రి రాముడు వైకుంఠ రాముడై భక్తులను ఆశీర్వదించారు. దీంతో భక్తులు తన్మయత్వంతో పులకరించిపోయారు. ఉదయం 5 గంటల నుంచి 5.11 గంటల వరకు వినతానుతవాహన కీర్తనతో నాదసర్వము, 5.11 గంటల నుంచి 5.20 గంటల వరకు ఆరాధన, శ్రీరామ షడక్షరీ మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చనను అర్చకస్వాములు వైభవోపేతంగా జరిపారు. అదేవిధంగా 5.20 గంటల నుంచి 5.30 గంటల వరకు చతుర్వేదముల విన్నవములు, 5.30 గంటల నుంచి 5.40 గంటల వరకు ద్వార దర్శన ప్రాశస్త్యము వివరించారు. అనంతరం 5.40 గంటల నుంచి 6 గంటల వరకు గద్యత్రయము విన్నపము, తిరుప్పళ్లాండు మంగళాశాసనమ్, 108 వత్తులతో హారతులు ఇచ్చారు. భక్త రామదాసు కాలం నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు మూలవరులకు స్నపనం నిర్వహించారు. 6 గంటల నుంచి "అదుగో ! కోదండపాణి కీర్తనతో వైకుంఠ ద్వారము నుంచి శ్రీస్వామి వారి ఉత్థాపన అనంతరం తిరువీధి సేవకు బయలుదేరారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్, నమ్మాళ్వార్, మరో వాహనంపై అండాలమ్మవారు, హనుమద్ వాహనంపై లక్ష్మణస్వామి, గజ వాహనంపై సీతమ్మవారు, గరుఢ వాహనంపై శ్రీరామచంద్రమూర్తుల తిరువీధి సేవ మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేదమంత్రోచ్ఛారణల మధ్య శోభయమానంగా సాగింది. దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కే. దామోదర్ రావు వేదికపై శ్రీస్వామి వారికి జరుగుతున్న పూజా కైంకర్యాలను పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ, ప్రతి సెక్టార్‌లో ఏర్పాట్ల పర్యవేక్షణకు జిల్లా అధికారులు, లైజన్ అధికారులను నియమించారు. బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ వేడుకకు భద్రా చలం, శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐ టి డి ఏ పి ఓ రాహుల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్,ఏఎస్పీ విక్రాంత్ సింగ్, దేవస్థానం ఈఓ దామోదర్ రావు, భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ దొర తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు. అదేవిధంగా మంగళవారం సాయంత్రం రాపత్తు ఉత్సవం ప్రారంభం అయ్యాయి.

### ప్రధాన ఘట్టాలు విజయవంతం అవ్వడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం

సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో నిర్వహించిన ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు, ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేయగలిగామని తెలిపారు. ఈ ఉత్సవాల నిర్వహణలో సహకరించిన జిల్లా యంత్రాంగానికి, భక్తులకు, పాత్రికేయులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## వైకుంఠ ఏకాదశి వేడుకలా..? స్థానిక ప్రజా ప్రతినిధి అనుచరుడి ఆర్భాటాల వేదికలా..?

(మొదటి పేజీ తరువాయి..)

సిబ్బందిని పిలిచి, "అక్కడ కూర్చున్న మా వాళ్లను కవర్ చేయండి" అంటూ ఆదేశాలు ఇవ్వడం, గ్యాలరీల్లోని భక్తులకు సైగలు చేయడం.. ఇవన్నీ చూసిన భక్తులు ఇది దేవస్థానం వేదికా..? లేక రాజకీయ అనుచరుల ప్రదర్శన స్థలమా..? అంటూ విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అతనెవరు..? అధికారం లేని అధికారిలా ప్రవర్తించేందుకు అనుమతి ఎవరిది..?ఈ వ్యవహారాన్ని గమనించిన స్థానికేతర భక్తులు "ఇతను దేవస్థానం ఉద్యోగినా..? ప్రభుత్వ అధికారి ఏమైనా..?" అంటూ ప్రశ్నించగా, "అతను ఓ స్థానిక ప్రజాప్రతినిధికి ముఖ్య అనుచరుడు" అనే సమాధానం రావడంతో భక్తులు షాక్‌కు గురయ్యారు. ప్రజాప్రతినిధి అనుచరుడైతేనే దేవాలయ వేదికపై ఇష్టానుసారంగా ప్రవర్తించే హక్కు వస్తుందా..? అన్న ప్రశ్నలు వెల్లువెత్తాయి. సామాన్య భక్తులకు కఠిన నియమాలు.. అనుచరులకు రాజమార్గాలా..? టికెట్ తీసుకున్నా సరే సామాన్య భక్తులను క్యూ లైన్లలో గంటల తరబడి నిలబెట్టే అధికారులు, రాజకీయ అండ ఉన్న అనుచరుడి వ్యవహారంపై మౌనం పాటించడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ఇది అధికారుల ఉదాసీనత ఫలితమా..? లేక పైస్థాయి నుంచి వచ్చిన మౌన ఆమోదమా..? అన్న సందేహాలు భక్తుల ప్రశ్నలుగా మారాయి. ఏది ఏమైనా భద్రాచలంలాంటి ఆధ్యాత్మిక క్షేత్రాల్లోనూ రాజకీయ అనుచరుల ఆర్భాటాలకు చోటిస్తే, భక్తుల విశ్వాసానికి విలువ ఏముంటుంది..?ఇలాంటి ఘటనలపై దేవస్థానం అధికారులు, జిల్లా యంత్రాంగం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## యూరియా కోసం అర్ధరాత్రి పోరాటం

### -ఒక్క యూరియా బస్తాకోసం పసిపిల్లలతో పడిగాపులు

### -రైతుల పట్ల ఇదేనా రాష్ట్ర ప్రభుత్వ పాలన?

నెక్కొండ,డిసెంబర్ 30,ప్రభాతవార్త



నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద రైతుల కష్టాలు కన్నీటిపాలయ్యాయి. పంటలకు ప్రాణమైన యూరియా కోసం వృద్ధులు, మహిళలు, పసిపిల్లలతో సహా రైతులు మధ్యరాత్రి నుంచే మంచు కురిసే చలిలో క్యూ లైన్లలో నిలబడి పడిగాపులు కాస్తున్నారు.రైతుల పాలిట యూరియా బస్తా ఇప్పుడు ఒక కలగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎముకలు గడ్డకట్టించే చలిలో గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సి వస్తోందని, కొందరు రైతులు పసిపిల్లలను వెంటబెట్టుకొని ఎదురుచూడడం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ పాలన వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనంగా మారిందని ఆరోపించారు. ఒకవైపు చలి తీవ్రత, మరోవైపు యూరియా బస్తాల కోసం నానా అవస్థలు ఇదే నేడు రైతుల జీవన వాస్తవంగా మారిందని రైతులు వాపోయారు. పొలాల్లో పంటలను కాపాడుకోవాల్సిన రైతులు, ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడి అశ్రువులు మింగాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా బస్తాలు సకాలంలో సరఫరా అయ్యేవి. ఇప్పుడు ఒక్క బస్తాకోసం ఈ స్థాయి అవమానం ఎదుర్కోవాల్సి వస్తోంది అంటూ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట కాలంలో కనీస అవసరమైన ఎరువులు కూడా సరఫరా చేయలేని పరిస్థితి నెలకొనడం రైతు పాలనపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధినే ప్రశ్నిస్తోందని స్థానికులు వ్యాఖ్యానించారు. రైతులు పొలాల్లో పంటల కోసం పోరాడుతుంటే, ప్రభుత్వం మాత్రం అసమర్థతతో చేతులు దులుపుకుంటోందా? అనే ప్రశ్న ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. రైతు సంక్షేమం అని సభల్లో, ప్రకటనల్లో గొప్పగా చెప్పుకునే పాలకులు, యూరియా వంటి మౌలిక అవసరాన్ని కూడా సక్రమంగా నిర్వహించలేకపోతే ఈ పాలన రైతుకు ఏం మేలు చేస్తుందనే సందేహం గ్రామ గ్రామానా వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించియూరియా సరఫరాను వెంటనే సరిచేయాలని రైతులు అర్ధరాత్రి క్యూ లైన్లలో నిలబడే దుస్థితికి ముగింపు పలకాలని పంట కాలంలో ఎరువుల కొరత లేకుండా స్పష్టమైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

# హాస్టల్ వార్డెన్ సస్పెండ్

### వరుస కథనాలతో స్పందించిన కలెక్టర్

### సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ

### పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

భూపాలపల్లి, డిసెంబర్30, ప్రభాతవార్త

విద్యార్థిని విచక్షణ రహితంగా చితకబాదిన వార్డెన్ భవానీ ని సస్పెండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. వార్డెన్ భవానీపై భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. విద్యార్థినిని హాస్టల్ వార్డెన్ కొట్టినట్లు, గుర్తు తెలియని వ్యక్తి హాస్టల్‌లో ప్రవేశించినట్లు ఇచ్చిన లిఖిత పూర్వక ఫిర్యాదుతో విచారణ చేపట్టినట్లు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ డి నరేష్‌కుమార్ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులను గత కొంత కాలంగా వసతి గృహం వార్డెన్ ఆర్ భవానీ విచక్షణ రహితంగా కొట్టడం, అసభ్య పదజాలంతో తిట్టడం జరుగుతున్నది. ఇదిలా ఉండగా ఇటీవల డిగ్రీ చదువుతున్న ఓ విద్యార్థిని తోటి విద్యార్థులు చూస్తుండగానే కర్రతో విచక్షణ రహితంగా చితకబాదటం జరిగింది. ఈ విషయం బయటకు పొక్కటంతో పలు చానల్స్, పత్రికల్లో కథనాలను ప్రచురించాయి. ఈ విషయంలో స్పందించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ జిల్లా సంక్షేమాధికారి మల్లీశ్వరీని విచారణ అధికారిగా నియమించి సత్వరమే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం మధ్యాహ్నం విచారణ చేపట్టిన జిల్లా సంక్షేమాధికారి మల్లీశ్వరీ విద్యార్థులతో సమగ్ర విచారణ నిర్వహించిన అనంతరం కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. విచారణలో విద్యార్థిని ఆకారణంగా చితకబాదినట్లు తెలటంతో ఉపేక్షించని కలెక్టర్ హాస్టల్ వార్డెన్ భవానీని సోమవారం సస్పెండ్ చేశారు. వరుస కథనాలు రావటంతో పాటు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకుపోయిన పలు విద్యార్థి సంఘాలు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులకు హాస్టల్ విద్యార్థినీలు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా గత కొద్ది రోజుల క్రితం మత మార్పిడి కోసం కొంత మంది హాస్టల్ విద్యార్థిలను పట్టణంలోని ఎల్‌బినగర్‌లోని ఓ ఇంటికి తీసుకుపోయిన విషయం తెలిసిందే. అట్టి సమయంలో ఇదే హాస్టల్‌కు చెందిన విద్యార్థులు ఉండటం గమనార్హం. హాస్టల్ నిర్వహణ చేసే ఉద్యోగులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించటం జరుగుతుందనే విషయం పలు సంఘటనలు రుజువు చేస్తున్నాయి. విద్యార్థినీలు ఉంటున్న హాస్టల్స్ విషయంలో సమగ్ర విచారణ జరిపితే అక్కడ జరిగే సంఘటనలు బయట పడే అవకాశాలు ఉన్నాయి.



**హాస్టల్ వార్డెన్‌పై కేసు నమోదు :** భూపాలపల్లి జిల్లా పరిధిలోని మహిళల హాస్టల్‌లో కొన్ని రోజుల నుండి జరిగిన సంఘటనలకు సంభదించి, మంగళవారం జిల్లా సంక్షేమాధికారి ఇచ్చిన లిఖిత పూర్వక ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ డి నరేష్‌కుమార్ తెలిపారు. హాస్టల్ విద్యార్థిని గాయపరచినట్లు, హాస్టల్‌లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించినట్లుగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## యూరియా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

బయ్యారం,డిసెంబర్30,ప్రభాతవార్త:

బయ్యారం మండల వ్యాప్తంగా యాసంగి సీజన్‌లో పంటసాగు చేసే రైతులకు ఎరువులు సక్రమంగా అందేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం బయ్యారం మండలకేంద్రంలోని ఆగ్రో ఫెర్టిలైజర్ సెంటర్, సొసైటి, కొత్తపేటలోని రైతువేదికలో ఎరువులు, యూరియా స్టాక్ వివరాలను సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఏఏ పంటలు వేశారు వాటికి కావాల్సిన ఎరువుల వివరాలను ముందుగానే గ్రహించి ఆరికి అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి కాంటాలు నిర్వహించిన బస్తాలను నిల్వ ఉండకుండా వెంటనే మిల్లులకు తరలించాలని కొనుగోలు నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, తహశీల్దారు నాగరాజు, ఏఈవోలు ఫయాజ్, నాగరాజు, సొసైటి సీఈవో, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి భద్రత లేని విబిజి రామ్‌జి బిల్లును వెంటనే రద్దు చేయాలి మాదినేని

తల్లాడ, డిసెంబర్ 30, ప్రభాతవార్త

ఉపాధి భద్రత లేని విబిజి రామ్‌జి బిల్లును వెంటనే రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం ఆఫీస్‌లో నల్లమోతు మోహన్‌రావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన పార్టీ మండల కమిటీ శాఖ కార్యదర్శుల



సమావేశంలో మాదినేని మాట్లాడుతూ యూపిఏ వన్ ప్రభుత్వంలో సిపిఎం అనేక పోరాటాల ఫలితంగా మంత్రి పదవులను సైతం వదులుకుని వ్యవసాయ కూలీలు, పేద ప్రజలకు పని భద్రత కోసం 2006లో ఉపాధి హామీ చట్టం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ వచ్చిందని, నేటి బిజెపి ప్రభుత్వం అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన చట్టం ఫలాల్ని పేద ప్రజలకు అందకుండా దూరం చేసే దుర్మార్గ వైఖరిని అవలంబించి నిధులు తగ్గించుకుంటూ వచ్చి వ్యవసాయ కూలీలను కార్పోరేటర్లకు బానిసలుగా చేసే ఉద్దేశంతో విబిజి రాంజీ బిల్లును తీసుకొచ్చిందని ఈ బిల్లును వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో పేద ప్రజలందరినీ సమీకరించి ఎర్రజెండా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేసి సాధించుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, కళ్యాణ కృష్ణయ్య, శీలం ఫకీరమ్మ, సత్తెనపల్లి నరేష్, మన్నేపల్లి రామారావు, షేక్ మస్తాన్, రాజబోయిన సైదులు, చల్లా నాగేశ్వరరావు, ఆదోని జీవరత్నం, కట్టా దర్గయ్య, మేడి భిక్షం, గండమాల ఆనందరావు, కృష్ణయ్య, పులి వెంకట నరసయ్య, పారసాని వెంకటయ్య, సోదా హనుమంతరావు, ఆదూరి యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## తమ నిధులతో పినపాక పంచాయితీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### పినపాక సర్పంచ్‌కు ఎంపి రేణుకాచౌదరి హామీ

తల్లాడ, డిసెంబర్ 30, ప్రభాతవార్త

రాజ్యసభ నిధుల నుంచి పినపాక పంచాయితీని అభివృద్ధిలో ఆదర్శంగా నిలపడం కోసం నిధులు మంజూరు చేస్తానని రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావుకు హామీ ఇచ్చారు.



మంగళవారం సర్పంచ్ పాలకవర్గ సభ్యులతో పాటు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్‌తో కలిసి హైద్రాబాద్‌లోని రేణుకా చౌదరి గృహానికి వెళ్ళి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రత్యేక కేలండర్‌ను ఏర్పాటు చేయగా రేణుకా చౌదరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పినపాక అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, సర్పంచ్ గ్రామాభివృద్ధికి ఏ నిధులు కావాలన్నా తాను మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, సర్పంచ్ కూడా గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా పాలకవర్గాన్ని రేణుకా చౌదరికి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీను కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు.



## ఉపాధ్యాయురాలు వందనపు రేవతి సేవలు అభినందనీయం

### ఎంఈఓ వెంకట్, కాంప్లెక్స్ హెచ్‌ఎం శైల

కామేపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు వందనపు రేవతి సేవలు అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి గుగులోత్ వెంకట్, కాంప్లెక్స్ హెచ్ఎం ఏ.శైల,పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, జిల్లా ఉపాధ్యక్షు లు గుడిపూడి శ్రీనివాసరావు,రాష్ట్ర కార్య దర్శి లకావత్ బాలాజీ,యుటిఎఫ్ మండ ల అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి జక్కుల వెంక టేశ్వర్లు,సర్పంచ్ అజ్మీర బుల్లి, ప్రాథమిక



పాఠశాల హెచ్‌ఎం యశోద అన్నారు.మం గళవారం కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన వందనపు రేవతి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం లో వారు పాల్గొని వందనపు రేవతి,మిట్ట పల్లి వెంకటేశ్వర్లు దంపతులను శాలువా కప్పి ఘనంగా సత్కరించి సేవలను ప్రశం సించారు.ఉపాధ్యాయురాలు రేవతి బాధ్యతాయుతంగా సమర్థవంతంగా విధులు నిర్వహించి వృత్తికే వన్నె తెచ్చి ఆదర్శంగా నిలిచారని అన్నారు.సమా జంలో అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది అన్నారు.మనం చేసే పనిని బట్టే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు.ఉద్యోగ విరమణ చే సిన ఉపాధ్యాయురాలు రేవతి కామేపల్లి ఉన్నత పాఠశాలకు ఇనుప రాక్,కుర్చీలను వితరణగా అందజేశారు.ఘనంగా నిర్వహించిన ఈ సన్మాన మహోత్సవ కా ర్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు పి.రాములు, టి.వెంకన్న, ఉపాధ్యాయురాలు మెరుగు రమణ,లిం గా నాయక్, కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానో పాధ్యాయులు,ఉపాధ్యాయులు,సీఆర్పీ లు, గ్రామస్తులు పాల్గొని రేవతి వెంకటేశ్వ ర్లు దంపతులను సన్మానించి వారి సేవల ను ప్రశంసించడం జరిగింది.

## నూతన సంవత్సరంలో గోవిందప్రాలలో ప్రతీ స్థంభంపై వీధి లైట్ వెలగాలిసర్పంచ్ కమలా దేవయ్య

కామేపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం గోవిందప్రాల పంచా యితీ పరిధిలోని గ్రామాల్లో ప్రతి వీధిలైటునూతన సంవత్సరం నుండి వెలగాలని ఆ పంచాయతీ సర్పంచ్ బానోత్ కమలా దేవయ్య మంగళవారం కోరారు.అన్ని వీ ధుల్లో ప్రతీ స్తంబానికి వీధి లైట్లు వెలిగే విధంగా లైట్లు బిగించే కార్యక్రమం ను మంగళితండా నుండి సర్పంచ్ కమలా దే వయ్య ప్రారంభించారు.గతంలో ఒక స్తం భం విడిచి మరొక స్తంభానికి కాకుండా అన్ని స్తంభాలకు ప్రతి వీధి వదలకుండా లైట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో



పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్,ఉప సర్పంచ్ ఆలోత్ తార శివ,గ్రామ శాఖ అధ్యక్షులు ఆలోత్ లక్కు, బానోత్ లాల,ఇల్లందు వ్యవసాయ మార్కె ట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావుసింగ్, బానోత్ సంతు,ఆలోత్ మోహన్, గుగులో త్ సుమన్,లకావత్ సంతోష్,మూడ్ బా వుసింగ్, గుగులోత్ ప్రసాద్,పాల్గియా లాల, ఆజవత్ బావుసింగ్,పంచాయతీ సి బ్బంది పాల్గొన్నారు.






## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

టేకులపల్లి డిసెంబర్ 30 ప్రభాత వార్త :

మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక



తరలిస్తున్న ట్రాక్టర్ను టేకులపల్లి పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలో కుంటల్ల వద్ద చోటు చేసుకుంది. టేకులపల్లి ఎస్సై రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్, అనుమతులు లేకుండా ట్రాక్టర్లో ఇసుక తరలిస్తుండగా కుంటల్ల వద్ద పట్టుకొని ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ పై కేసు నమోదు చేసి, ట్రాక్టర్ను సీజ్ చేసినట్లు టేకులపల్లి ఎస్సై రాజేందర్ తెలిపారు.

## సిలిండర్ పేలి ఇరువురికి తీవ్ర గాయాలు

నేలకొండపల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త:



నేలకొండపల్లి గ్రామం నందు సిలిండర్ పేలి తల్లి, కొడుకుకు తీవ్రంగా గాయాలు అయ్యాయి. గ్రామానికి చెందిన ఎలిగేటి ఇందుమతి (55) సోమవారం రాత్రి ఇంట్లో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు సిలిండర్ పేలి తీవ్రంగా గాయపడింది. ఈ ప్రమాదంలో తల్లి ఇందుమతిని కాపాడేందుకు వెళ్లిన కుమారుడు ఎలిగేటి వెంకటేష్ కు కూడా గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో గాయపడిన ఇరువురిని ఖమ్మం లోని హాస్పిటల్ కు తరలించి వైద్య చికిత్సలు జరిపారు. తల్లి ఇందుమతి పరిస్థితి ప్రమాదకరంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం మంగళవారం అంబులెన్స్ వాహనంలో హైదరాబాదు తరలించారు.

## నేటి నుండి కామేపల్లి మండలంలో ఈజీఎస్ సామాజిక తనిఖీ

### గ్రామసభలు ఎంపీడీవో రవీందర్, ఏపీవో శ్రీరాణి

కామేపల్లి,డిసెంబర్ 30 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో బుధవారం నుం డి ఉపాధి హామీ పథకం 16వ,విడత సామాజిక తనిఖీ గ్రామ సభలను నిర్వహి స్తున్నట్లు ఎంపీడీవో జి.రవీందర్, ఏపీవో అర్వంకి శ్రీరాణి మంగళవారం తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఉదయం 8 గంటల నుండి గ్రామసభ లను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఈజీఎస్ సిబ్బంది,ఉపాధి కూలీలు,ముఠామేస్త్రిలు పాల్గొని ఈ సభలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## కామేపల్లిలో సువార్త సభలు పాస్టర్ యన్నమాల శ్యాంసుందర్

కామేపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కామేపల్లిలో కల్వరి గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర సభలను నిర్వహిస్తు న్నట్లు పాస్టర్ యన్నమాల శ్యాంసుందర్ , సిస్టర్ ప్రనూష మంగళవారం తెలిపారు. జనవరి 1,2 తేదీలలో స్థానిక గ్రామ పం చాయతీ కార్యాలయం వెనుక ఆవరణం లో రాత్రి 7 గంటల నుండి సభలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. కామేపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ సహకారంతో సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# సిపిఐ బహిరంగ సభ జయప్రదం చేయండి

**- సిపిఐ నాయకులు ముప్వా వెంకటేశ్వరరావు (లడ్డా), పుల్లారెడ్డి**

సారపాక, ప్రభాతవార్త:
సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18వ తేదీన ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వరరావు (లడ్డ ),పినపాక నియోజకవర్గం పార్టీ కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి లు పిలుపునిచ్చారు. సారపాక పార్టీ కార్యాలయంలో మండల కార్యవర్గం సమావేశం మంగళవారం పేరాల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 45 దేశాల ప్రతినిధులు హాజరయ్యే బహిరంగ సభను విజయవంతం చేయాలని జనవరి మూడో తేదీ సాయంత్రం 4 గంటలకు సారపాక ప్రధాన కూడలి లో ప్రచార జీప్ జాత చేరుకుంటుందని మండల



వ్యాప్తంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి సబ్కం నాగేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం ,మండల సీనియర్ నాయకులు సిద్ధార్థ సుబ్బారెడ్డి, ఎండి సాజిద్, బర్ల వెంకటేశ్వర్లు, బుర్ర రాఘవులు, గాదె శ్రీను, దాసరి మల్సూర్ ,వంకాయలపాటి నాగేశ్వరావు ,మేకల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పనులతో అభివృద్ధికి శ్రీకారం

**- టేకుల చెరువు సర్పంచ్ బోళ్ళ సైదమ్మ**

బూర్గంపహాడ్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:
రామాలయ పనులతో టేకుల చెరువు గ్రామ పంచాయతీలో అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు టేకుల చెరువు సర్పంచ్ బోళ్ళ సైదమ్మ అన్నా రు. మంగళవారం గ్రామంలోని రామాలయ ప్రహరీ గోడ పనులను సర్పంచ్ బోళ్ళ సైదమ్మ, ఉప సర్పంచ్ ఇస్లావత్ రవి లు భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భం గా సర్పంచ్ సైదమ్మ మాట్లాడుతూ పంచాయ తీ పరిధిలోని కాలనీలలో దశలవారీగా అభివృ ద్ధి పనులు చేపడతామని ఆమె అన్నారు.తమ కు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చు కునేందుకు గ్రామంలోని అభివృద్ధి పనులు చేప డతామని ఆమె అన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత పార్టీలకతీతంగా, రాజకీయాలకతీ తంగా గ్రామ అభివృద్ధే ధ్యేయంగా తమ పాలక మండలి పనిచేస్తుందని ఆమె



పేర్కొన్నారు. గ్రా మంలోని ఎనిమిది వార్డులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్య మని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఇస్లావత్ రవి, వార్డు సభ్యులు బోళ్ళ శ్రీశైలం, కాకా రాఘవమ్మ, లావూడియా వీరన్న, తేజా వత్ కుష్బియా, గ్రామ పెద్దలు పాండవుల రామానాథం, బుర్ర వెంకన్న,రాము, ఉపేందర్, జక్కుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పర్ణశాలను సందర్శించిన ఎస్పీ రోహిత్ రాజ్

దుమ్ముగూడెం .ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలనుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మంగళవారం సందర్శించారు శ్రీ వైకుంఠ ఏకాదశి సందర్భంగా పర్ణశాలలో స్వామివారి ఉత్తర ద్వార దర్శనానికి వచ్చే భక్తులకు అలాగే భద్రాచలం నుండి పర్ణశాలకు వచ్చే భక్తులు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు చేపట్టిన బందోబస్తు శాంతిభద్రతల ను ఆయన పర్యవేక్షి ంచారు పర్ణశాలలో పోలీస్ అధికారులు చేపట్టిన చర్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని అనంతరం ప్రక్కనే ఉన్న పంచవటి కుటీరాన్ని సందర్శించారు ఆయన వెంట దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య పలువురు



దేవాలయ అధికారులు పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాపత్తు ఉత్సవాలు ప్రారంభం

**- మొదటిరోజు ఏఎస్పీ కార్యాలయంలో శాస్త్రోక్తంగా రాపత్తు ఉత్సవం**

**- హాజరైన ఎస్పీ రోహిత్ రాజు**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలలో భాగంగా మంగళవారం శ్రీనమ్మాళ్వారుల పరమపదోత్స వాలు (రాపత్తు ఉత్స వాలు) అంగరంగవైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీస్వామి వారు భక్తుల జయ జయ ధ్వానాల నడుమ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో ప్రజల వద్దకు బయలుదేరి వివిధ మండపాల వద్దకు వెళ్ళి ఆశీనులు అయ్యి భక్తుల సేవలను పొందడం




ఆనవాయితీ. ఈ తరుణంలో మొదటి రోజైన మంగళవారం శ్రీరామ రక్షా మండపం (ఏఎస్పీ కార్యాలయం)లో రాపత్తు ఉత్స వం వైభవోపేతంగా సాగింది. ఎస్పి రోహిత్ రాజ్,ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, సీఐ నాగరాజు, పట్టణ ఎస్సైలు స్వప్న, సతీష్ రామకృష్ణ, శ్యాం ప్రసాద్ , ట్రాఫిక్ ఎస్సై తిరుపతి, తదితర పోలీసు అధికారులు సాంప్రదాయ దుస్తులు ధరించి చంద్రప్రభ వాహనంపై ఆశీనులు అయిన స్వామి వారిని తమ భుజాలపై మోస్తూ దేవస్థానం నుంచి భక్తుల కోలాటాలు, జయజయ ధ్వానాల నడుమ శ్రీసీతారామలక్ష్మణులను ఏఎస్పీ కార్యాలయం వద్దకు తీసుకుని వచ్చారు. రావత్తు ఉత్స వాన్ని వీక్షి ంచడానికి వచ్చిన భక్తులందరికి ప్రసాదాన్ని అందజేశారు. కాగా బుధవారం రాపత్తు ఉత్స వం హరిదాస మండపం (అంబాసత్రం) నందు జరగనుంది.

# బ్యాంకింగ్ వారు కోరుతూ బ్యాంకు ఉద్యోగుల నిరసన

భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :
భారతదేశంలోని బ్యాంకు సిబ్బంది ఐదు రోజుల బ్యాంకింగ్ వారాన్ని కోరుతూ, కాంట్రాక్ట్ కార్మికులకు శాశ్వత ఉద్యోగాలు, ఉద్యోగుల నియామకాలను పెంచడం వంటి ఇతర డిమాండ్లతో భద్రాచలంలో అన్ని బ్యాంకుల సిబ్బంది మంగళవారం సామూహిక ఆందోళన నిరసనలు చేపట్టారు. యూబీఐ సిబ్బందియూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది నాగరాజు, నవీన్, శ్రీకాంత్ నేతృత్వంలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏకరూప ఐదు రోజుల పని వారం, అన్ని శనివారాలు మూసివేయాలని అన్నారు. సిబ్బంది ఖాళీలను నింపడం, తాత్కాలిక ఉద్యోగులను శాశ్వతం చేయడం వంటి అంశాలను త్వరితగతిన




పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఐ కెనరా బ్యాంక్, ఎస్ బిఐ సిబ్బంది లీలానంద్, కెనరా బ్యాంక్ రవితేజ నాయకత్వంలో చేరారు.




# మహంకాళికి ఘన సన్మానం

బూర్గంపహాడ్ ,డిసెంబర్ 31, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్, జిల్లా ఉపసర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు ను ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హైదరాబాదులోని రవీంద్ర భారతిలో మంగళవారం పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజులు స్థానిక ఎన్నికలలో సర్పంచ్, ఉప సర్పంచ్ లు గా గెలుపొందిన వారిని సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# రైతులకు అందుబాటులో యూరియా

**- యాసంగి పంటకు కొరతలేదు**

**- మండల వ్యవసాయ అధికారి లావణ్య**

చర్ల,డిసెంబర్30,( ప్రభాతవార్త ):



యాసంగి పంటకు యూరియా కొరతరాదని రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి లావణ్య మంగళవారం ప్రభాతవార్త కు తెలిపారు.మండలంలో యూరియా కొరత ఉందని వస్తున్న ఆరోపననలో ఎటువంటి నిజంలేదని చర్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో 385 బస్తాలు ఏఆర్ ఎస్ కే లో 240 బస్తాలు ప్రవేటు డీలర్ల దగ్గర 666 బస్తాలు ఉన్నాయని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎటువంటి కొరత లేకుండా సొసైటీల ద్వారా రైతులకు సకాలంలో యూరియా అందిస్తామని రైతలు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని తెలిపారు.

# కనుల పండుగా వైకుంఠ రాముని ద్వార దర్శనం

బూర్గంపహాడ్ ,డిసెంబర్ 31, ప్రభాతవార్త:



బూర్గం పహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో కొలువైయున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ముక్కోటి సందర్భంగా మంగళవారం ఉత్తర ద్వార దర్శనంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున భక్తులు ఉత్తర ద్వార దర్శనంలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు మురళీ కృష్ణమాచార్యులు అర్చనలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మొండెద్దుల వెంకటేశ్వర రెడ్డి, దౌపాటి కృష్ణమూర్తి, బిజ్జం శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్నాధపురంలో తీరనున్న చీకట్లు..

**- వీధి లైట్ల ఏర్పాటును ప్రారంభించిన సర్పంచ్**

**ములకలపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**



జగన్నాధపురం గ్రామ పంచాయితీ పరిధిలో గత కొంతకాలంగా నెలకొన్న వీధి లైట్ల సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామ వీధులను వెలుగులతో నింపేందుకు సర్పంచ్ కుంజా వినోద్ మంగళవారం శ్రీకారం చుట్టారు. బాధ్యతలు చేపట్టిన స్వల్ప కాలంలోనే ప్రజా సమస్యలపై దృష్టి సారించిన సర్పంచ్, ప్రాధాన్యత క్రమంలో వీధి లైట్ల ఏర్పాటుకు నిధులు కేటాయించి పనులను ప్రారంభించారు.

**- రామాలయంలో పూజలతో శ్రీకారం**

ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో సర్పంచ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభానికి సర్పంచ్ స్వయంగా తొలి వీధి లైట్‌ను బిగించి, అధికారికంగా పనులను ప్రారంభించారు.

**- ప్రజల భద్రతే మా బాధ్యత: సర్పంచ్**

ఈ సందర్భంగా సర్పంచ్ కుంజా వినోద్ మాట్లాడుతూ.. "గ్రామంలో సరైన లైటింగ్ లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్న విషయం నా దృష్టికి వచ్చింది. గ్రామస్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణమే వీధి లైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం. దశలవారీగా గ్రామంలోని అన్ని వీధుల్లో నాణ్యమైన లైట్లను అమర్చి, జగన్నాధపురాన్ని ఆదర్శ పంచాయితీగా తీర్చిదిద్దుతాం" అని పేర్కొన్నారు. చీకటిమయంగా ఉన్న వీధులు ఇప్పుడు వెలుగులతోనిండనుండటంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సర్పంచ్‌కు మరియు పంచాయితీ పాలకవర్గానికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముక్కోటి...

**- వికాస తరంగిణి ఆధ్వర్యంలో వేడుకలు...**

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**



శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి మంగళ శాసనాలతో కొత్తగూడెం మధుర బస్తీలో ఏర్పాటు చేసిన వికాస తరంగిణి ఆధ్వర్యంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం వేడుకలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.



## శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

**- నూతన సంవత్సర వేడుకలు సురక్షితంగా జరుపుకోండి..**

**- సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ సింహ రెడ్డి**

**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**



నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో సురక్షితంగా జరుపుకోవాలని.అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ సింహ రెడ్డి కోరారు.సంవత్సర వేడుకలు ఎవరిని కించపరిచే విధంగా ఇబ్బందులకు గురయ్యే పరిస్థితుల్లో ఉండరాదని.రహదారులపై వేడుకల పేరుతో కేక్ కట్ చేయడం నిషిద్ధమన్నారు.నిరక్ష్య ధోరణితో మద్యం సేవించి వాహనాలు నడపడం.శాంతిభద్రతలకు ఆఘాతం కలిగించే చర్యలకు పాల్పడినట్లు పోలీసుల దృష్టికి వస్తే తప్పనిసరిగా చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడితే జరిమానాతో పాటు డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ర్యాష్ డ్రైవింగ్, వెహికల్ సైలెన్సర్ ద్వారా అధిక శబ్దాలు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేయరాదన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించకూడదని. శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం 100 లేదా 112 నంబర్లకు కాల్ చేయాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకొని పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు.

## సైక్లింగ్ లో క్రీడాకారుల ప్రతిభ...

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**



మేడ్చల్ జిల్లాలో జరిగిన 69 వ ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి సైక్లింగ్ మీట్‌రోడ్ మరియు ట్రాక్ లో భద్రాద్రి విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రెండు బ్రాంజ్ మెడల్స్ గెలుచుకోవడం జరిగింది. సున్నం లక్ష్మీ ప్రియ అండర్ 14 ట్రాక్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి బ్రాంజ్ మెడల్ గెలిచింది, అలాగే తూనెమ్ శ్రావ్య అండర్ 14 రోడ్ విభాగం లో బ్రాంజ్ మెడల్స్ గెలుపొందింది , భద్రాద్రి కలెక్టర్ వారికి సైకిల్ ఇచ్చి ఎంతో ప్రోత్సహించడం వల్లే వారి విజయాలు సాధించామని తెలియజేశారు. అలాగే ఎస్జిఎఫ్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్ కుమార్, డీఈఓ నాగలక్ష్మీ, డివైఎస్ఓ పరంధామ రెడ్డి పిల్లల్ని అభినందించారు.

## సిపిఐ, ప్రజాసంఘాల్లో 30 మంది యువకులు చేరిక

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**



కొత్తగూడెం పట్టణ పరిధిలో 50వ డివిజన్, మున్సిపల్ 28వ వార్డు (నెహ్రూ బస్తి, రామాటాకీస్) ఏరియాకు చెందిన 30 మంది యువకులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో మంగళవారం సిపిఐలో చేరారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో జరిగిన కార్యక్రమంలో యువకులు స్టాలిన్, సాయి, కార్తీక్, జేమ్స్, అమ్ములు, సంజయ్ తదితర 30మంది యువకులకు సాబీర్ పాషా ఎర్ర కండువాకప్పి పార్టీ, ప్రజాసంఘాల్లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ యువకుల చేరికతో 50వ డివిజన్లో సిపిఐకి మరింత బలం పెరిగిందని, నూతనంగా చేరిన యువకులు డివిజన్ పరిధిలో ప్రజాసమస్యలను గుర్తించి వాటి పరిష్కారాని కృషిచేయాలని, అదేవిధంగా పేదవర్గాల సేవలందించి చేరువకావాలని సూచించారు.

## జిల్లా స్థాయి గణిత ప్రతిభ పాటవ పోటీలు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**



జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా స్థాయి గణిత ప్రతిభ పాటవ పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనందకని ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ నాగలక్ష్మి పాల్గొని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ.. విద్యార్థి దశలో మనల్ని మనం తక్కువ అంచనా వేసుకోవద్దు మనం కష్టపడి సాధిస్తే దేన్నైనా సాధించగలము లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగినప్పుడు తప్పనిసరిగా మనం అనుకున్నది జీవితంలో సాధించగలుగుతామని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా గణిత ఫోరం అధ్యక్షులు ఎన్ పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఫల్గుణ, కోశాధికారి లింగయ్య, రాష్ట్ర బాధ్యులు చిట్టి మధు, గౌరవ అధ్యక్షులు ఎస్ శ్రీనివాస్, అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు, పాల్గొన్నారు.

## అనంతారం ఆంజనేయ ఆలయంలో 24 గంటల ఏకనామ సంకీర్తన

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:**

మండల పరిధిలోని అనంతారం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో పవిత్ర వైకుంఠ ఏకాదశి ముక్కోటి పర్వదినం సందర్భంగా మంగళవారం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో భక్తులు మామిడి తోరణాలంకరణ, అభిషేక పూజలు నిర్వహించారు. ఆలయంలో భక్త బృందం ఆధ్వర్యంలో భక్తులు ఏకనామ సంకీర్తన చేపట్టారు. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన హరే రామ, హరే కృష్ణ ఏకనామ సంకీర్తన బుధవారం ఉదయం వరకు కొనసాగనుంది. వణికిస్తున్న చలిని సైతం లెక్కచేయకుండా భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో సంకీర్తన కార్యక్రమంలో పాల్గొని భక్తిని చాటుకున్నారు.



## కనిగిరిప్రాంతం...మినిఅరకులోయ...

**- కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు వేముల నరేష్**

**- స్వాతి తేజ వాల్గస్ యూట్యూబ్ ఛానల్తో కనిగిరి పర్యటన**

**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 30,ప్రభాతవార్త:**

కనిగిరి గుట్టలు మినీ అరకులోయ అని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు వేముల నరేష్ ఉల్లేఖించారు.కనిగిరి గుట్టల ప్రాంతాన్ని స్వాతి తేజ వాల్గస్ యూట్యూబ్ ఛానల్ తో కలిసికాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అశ్వరావుపేట నియోజకవర్గం ప్రెసిడెంట్ రవితేజ, నరేష్ మంగళవారం పర్యటించారు. కనిగిరి గుట్టల ప్రకృతిలోని పచ్చని చెట్లు మధ్య పారె సెలయేరులు. అడవి తల్లులు మధ్య రహదారులు ఎంతో సుందరంగా వున్నాయన్నారు. అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ. కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈ ప్రాంతాన్ని టూరిజం ప్రాంతంగా రాష్ట్రంలో గుర్తింపు తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేస్తున్నారని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహేష్, బోర్ర సురేష్, మణికంఠ, వాసు, అప్పారావు, తదితరులు ఉన్నారు.



# జిల్లాలో యూరియా ఎరువులకు ఎలాంటి కొరత లేదు...

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**
జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియా ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో యాసంగి పంటల సాగును దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో యూరియా సరఫరా చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. ప్రస్తుత యాసంగి కాలంలో జిల్లాలో మొక్కజొన్న మరియు వరి ప్రధాన పంటలుగా సాగు అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో మొక్కజొన్న పంట 38,500 ఎకరాల్లో, వరి పంట 8,750 ఎకరాల్లో సాగు అయిందని వెల్లడించారు. వరి నాట్లు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, ఈ విస్తీర్ణం రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ విస్తీర్ణానికి అనుగుణంగా జిల్లాలో యూరియా అవసరాన్ని అంచనా వేసి సరఫరా చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాకు మొత్తం 38,500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవగా, అందులో 8,750 మెట్రిక్ టన్నులు ఇప్పటికే సరఫరా అయ్యాయని తలిపారు. ప్రస్తుతం జిల్లాలోని గోదాముల్లో 1,35,800 బస్తాల యూరియా నిల్వలు ఉన్నాయని, అదనంగా 1,51,200 బస్తాల యూరియా త్వరలో జిల్లాకు చేరుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు ఎవరూ యూరియా కొరతపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమున్న చోట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు నిరంతరంగా యూరియా సరఫరా చేయనున్నట్లు తెలిపారు. రైతులు అవసరానికి మించి యూరియా ముందుగానే కొనుగోలు చేసి నిల్వ చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇలా చేయడం వలన ఇతర రైతుల్లో అనవసర ఆందోళన ఏర్పడే అవకాశం ఉందని అన్నారుజిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన ఎరువుల సరఫరా నిరంతరంగా కొనసాగుతుందని కలెక్టర్ కష్టం చేశారు. యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగకుండా అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## భజన మందిరంలో రామాలయంలో వైకుంఠ దర్శనం

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**
ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీరామాలయ భజన మందిరంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి గుడిలో ఉత్తర ద్వారా వైకుంఠ దర్శనం ఏర్పాట్లు అతి వైభవంగా జరిగాయి. గుడిలోని ప్రధాన అర్చకులు వంశీ మురళి ఆచార్యులు భక్తులందరికీ స్వామి వారి విశిష్టత గురించి తెలియపరిచి అష్టోత్తర శతనామావళి పూజలు జరిపించారు. భక్తులు అశేషంగా తరలివచ్చారు, గుడి కమిటీ వారు వచ్చిన భక్తులకి ఏ లోటు లేకుండా తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ ముక్కోటి ఉత్సవాలకు మాజీ ధర్మకర్త



చలవాది ప్రకాష్ రాజ్యలక్ష్మి దంపతులు, తిరుప్పావై కమిటీ సభ్యులు రామభక్తులు అందరూ కూడా స్వామివారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు. ఈ పర్యవేక్షణ ఏర్పాట్లు అన్నీ కూడా రామాలయంలో ఈవో రజినికుమారి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది కాశీ ,శివ, నరసమ్మ పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేనిని పరామర్శించిన కొత్వాల...

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**
పెద్దమ్మతల్లి దేవాలయం చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు ఇటీవల ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ గురై, ఖమ్మంలో శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆయన ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయి పాల్వంచ మండలం పరిధిలోని సోములగూడెం వచ్చిన సందర్భంగా మంగళవారం రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, కోండం వెంకన్న గౌడ్, ఆచార్యులు, వై వెంకటేశ్వర్లు, చింతా నాగరాజు,



మాలోత్ కోటినాయక్, డిష్ నాగేశ్వరరావు, భావ్ సింగ్, కూరాకుల వెంకన్న, సోములగూడెం ఉప సర్పంచ్ ఎలికా నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

## కంపెనీ లెవెల్ అథ్లెటిక్స్ పోటీలో పాల్గొన్న రజాక్

**రుద్రంపూర్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**
శ్రీరాంపూర్ లో జరుగుతున్న కంపెనీ లెవెల్ అథ్లెటిక్స్ పోటీలో పాల్గొంటున్న కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ క్రీడాకారులకు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ శుభాకాంక్షలు తెలియజేశారు. అథ్లెటిక్స్ లో కంపెనీ లెవెల్ స్థాయి నుండి కోల్ ఇండియా లెవెల్ వరకు సింగరేణి సంస్థ పేరును నిలబెట్టాలని, కొత్తగూడెం ఏరియా , కార్పొరేట్ క్రీడాకారులు మంచి క్రీడ స్ఫూర్తి తో విజయం సాధించి మన సింగరేణి సంస్థ పేరును ప్రథమ



స్థానంలో నిలబెట్టే విధంగా విజయాలు సాధించాలని ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ అందరు క్రీడాకారిణి ,క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కమ్యూనిస్టుగా బ్రతకడం ఒక వరం

**- కమ్యూనిస్టులు మరణించిన ప్రజల హృదయాలలో జీవించి ఉంటారు**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**
అమరజీవి కామ్రేడ్ బరిగెల సాయిలు ఏడవ వర్ధంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం ప్రాంతంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా బరిగెల సాయిలు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పిస్తూ బరిగెల సాయిలు కొత్తగూడెం ప్రథమ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు అనేక సేవలు చేశారని అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జాతీయ ఉపాధ్యక్షులుగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ కార్మిక హక్కుల సాధన కోసం సమరశీల పోరాటాలు కొనసాగించిన వ్యక్తిగా ప్రజాసంఘాల నిర్మాణంలో తన జీవితాన్ని అంకితమిస్తూ విద్యార్థి యువజన నాయకుడిగా ప్రజానాట్యమండలి కళాకారుడిగా కార్మిక నాయకుడిగా విజ్ఞానవంతుడుగా విప్లవకారుడుగా సమాజ శ్రేయస్సుకోసం ఎనలేని సేవలను అందిస్తూ అకాల మరణం చెందడం భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రజా సంఘాలకి తీరని లోటుగా భావిస్తూ అతను లేకుండానే ఏడు సంవత్సరాలు గడవడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటుగా భావిస్తున్నామని సాబీర్ పాషా అన్నారు. రామవరం సిపిఐ పార్టీ బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభ కార్యక్రమంలో ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జాతీయ నాయకులు వంగా వెంకట్ గనిగల వీరస్వామి కొత్తగూడెం పట్టణ సిపిఐ కార్యదర్శి కంచర్ల జమలయ్య జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు ఫయుం దాదా, జిల్లా సమితి సభ్యులు డి శేషయ్య, మునిగడప పద్మ ,రామవరం సిపిఐ టూ టౌన్ పరిధి ప్రజాసంఘాల నిర్మాణ కార్యదర్శి తూముల శ్రీనివాస్, రామవరం డివిజన్ కార్యదర్శి మండల రాజేశ్వరరావు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ కమిటీ మెంబర్ సందెబోయిన శ్రీనివాస్, సూదనాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## సీపీఐ నూరేళ్ల ముగింపు వేడుకను ఉత్సహంగా జరుపుకుందాం....

**- ఖమ్మంలో జనవరి 18న సిపిఐ శత వసంతాల భారీ బహిరంగ సభ**

**- జనవరి 3నుండి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతార**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా**

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**



ఖమ్మం కేంద్రంగా జనవరి 18న జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభను ఉత్సాహభరితంగా జరుపుకుందామని, ఇందుకోసం కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పిలుపునిచ్చారు. పట్టణ పరిధిలోని గణేష్ సాయి ఫంక్షన్ హాలో పాల్వంచ మండల, పట్టణ విస్తృత కౌన్సిల్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రాని కంటే ముందే కాన్పూర్ లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేశ స్వతంత్ర సంగ్రామంలో తనదైన పాత్ర పోషించిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశానికి విముక్తి కలిగించేందుకు ఎందరో కమ్యూనిస్టు యువకిశోరాలు తన ప్రాణాలను పణంగా పెట్టారని చెప్పారు. ఆనాటి నుండి నేటి వరకు పేదలు బడుగు బలహీన వర్గాలకు ఎర్రజెండా అండగా ఉందని. భారత గడ్డపై నూరేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని చెప్పారు. నిత్యం ప్రజలతో మమేకమై ఉన్న ఈ పార్టీ మరో వందేళ్లు కూడా మనగలదు అనడానికి ఎలాంటి సందేహం లేదని, ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు చేసే పార్టీలను ఎన్నేళ్లవరకైనా ప్రజలు ఆదరిస్తారని, అందుకు సిపిఐ ఏ నిదర్శనం అన్నారు. ఖమ్మం కేంద్రంగా జరిగే శతవసంతాల ముగింపు సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు తరలిరానున్నారని, కవులు మేధావులు కళాకారులు ఈ వేడుకలో పాల్పంచుకుంటున్నారని చెప్పారు. ఈ జిల్లా నుండి 3000 మంది రెడ్ షర్ట్ వాలంటీర్లును కవాతు కోసం సిద్ధం చేస్తున్నాము అని తలిపారు. వేలాది మందితో నిర్వహించనున ఎర్ర కవాతుతో ఖమ్మం పట్టణం మరింత అరుణ వర్ణంగా మారనుందన్నారు. వందేళ్ల ముగింపు సందర్భంగా సుమారు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ జరగనుందని చెప్పారు. కమ్యూనిస్టులకు కాలం చెల్లిందంటూ అవాకులు చెవాకులు పేలిన వారికి ఈ వేడుక చెంప పెట్టు కానుందాన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఖమ్మం బహిరంగ సభ జయప్రదం కోరుతూ జనవరి 3నుండి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాత నిర్వహిస్తున్నట్లు తలిపారు. సిపిఐ చరిత్ర, పోరాటాలను ప్రతి ఒక్కరికి తెలిపే విధంగా ఇంటింటి ప్రచారం, నిధి సమీకరణ సాగుతుందని తెలిపారు. ఈ ముగింపు సభ దేశ చరిత్రలోనే ఓ మైలురాయిగా నిలిచే విధంగా జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి లక్షలాదిగా ప్రజలను కదిలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ..ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వీ పద్మజా, వేముల కొండలరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, వరక అజిత్, నిమ్మల రాంబాబు, శనగారపు శ్రీనివాసరావు, డి చెన్నయ్య, కోరే కృష్ణ, కాసర్ల రామారావు, శెట్టి చేరాలు, రెహమాన్, వల్లపు యాకయ్య, జకరయ్య, బీవీ సత్యనారాయణ, తంతనపల్లి వెంకన్న, నాలా మల్లేష్, బాబురావు, జీ రవి, వేములపల్లి శ్రీను, చిల్ల కృష్ణ, ఉంద్రాతి రవి, ఆవుల సతీష్, కోటి తిరుపతయ్య, వేములపల్లి రాజాశేఖర్, బానోతు రంజిత్, రవి జర్పుల మోహన్, మలోత్ హరి, తేజవత్ వినోద్, చంచల్పురి శ్రీను, అమృతరావు, చందూలాల్, సీపీఐ సర్పంచులు, ఉప్ప సర్పంచులు వార్డు సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ జీవోల సంపుటిని ఆవిష్కరించిన మండల విద్యాశాఖ అధికారి

బోనకల్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ మండల డైరీ మరియు క్యాలెండర్ జీవోల సంపుటిని మండల విద్యాశాఖ అధికారి దామాల. పుల్లయ్య మంగళవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ డైరీ మరియు జీవోల సంపుటిలో ఉన్న అంశాలనుఅధ్యయనం చేసి సర్వీస్ రూల్స్ అంశాలపై అవగాహనను పెంచుకోవాలని. నూతన ఆంగ్ల సంవత్సరంలో ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధికి తగిన ప్రణాళికతో ముందుకు సాగాలని అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు.రామకృష్ణ, జిల్లా నాయకులు సద్దా బాబు, మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల కోశాధికారి పి. నరసింహారావు, ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ జిల్లా కోటయ్య, మండల కార్యదర్శులు నరేంద్ర సింహ, సీనియర్ నాయకులు కె లక్ష్మణరావు, భూజోతు. రమేష్, కే .సురేష్, వెంకటలక్ష్మి, శశికళ,హరికృష్ణ, రాణి, మేరీ, సుధా ,సునీత, ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.




# యూరియా కొరత లేదు రైతులు ఆందోళన చెందవసరం లేదు

- ఎస్.విజయ్ చంద్ర మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు

బోనకల్, ప్రభాతవార్త :



ప్రస్తుతం యాసంగి సీజన్ లో మధుర డివిజన్లో మొక్కజొన్న పంట అధికంగా సుమారు 73000 ఎకరాల్లో పండిస్తున్నారు మరియు 26 వేల ఎకరాల్లో వరి పండిస్తున్నారు .రైతులకు కావాల్సిన యూరియా ఎప్పటికప్పుడు సొసైటీల ద్వారా ప్రైవేట్ డీలర్స్ ద్వారా సరఫరా చేయటం జరుగుతుంది. జిల్లాలో యూరియా నిల్వలు సరిపడినంత ఉన్నాయి. ఎప్పటికప్పుడు అవసరాన్ని బట్టి సొసైటీలకు మరియు ప్రైవేటు డీలర్స్ కు జిల్లా జిల్లా వ్యవసాయ అధికారి గారు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు సరఫరా చేస్తున్నారు. కాబట్టి రైతులు ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైతులు సిఫారసు చేసినంత యూరియా మాత్రమే వాడవలెను. అధికంగా యూరియా వాడిన వాడటం వలన ఎన్నో దుష్ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా భూ కాలుష్యం, వాతావరణ కాలుష్యం పెరిగి అలాగే పంటలకు రోగాలు అధికంగా వచ్చి రైతులకు సాగు ఖర్చు పెరిగే అవకాశం ఉంది కాబట్టి సిఫారసు చేసిన మోతాదు మాత్రమే యూరియాని పంటలకు వాడాలి.

# పది దశాబ్దాల తర్వాత పునఃప్రారంభమైన దేవుని గుట్ట పూజలు

- "నేను ఇక్కడే ఉన్నాను.. నాకు పూజలు చేయరా" అని అడిగిన స్వయంభు వెంకటేశ్వర స్వామి
- ఒక్కసారిగా భక్తితో నిండిపోయిన దేవుని గుట్ట
- స్వామివారి దర్శనానికి తండోపతండాలుగా భక్తులు

ముదిగొండ ప్రభాతవార్త:

బాణాపురం గ్రామంలో దేవుని గుట్టగా ప్రసిద్దిగాంచిన గుట్టపై వెలసిన స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామికి పది దశాబ్దాల తర్వాత గ్రామస్తులు తిరిగి పూజలు ప్రారంభించారు. సుమారు వంద సంవత్సరాల క్రితం ఈ గుట్టపై స్వామి స్వయంభువుగా వెలిశాడని స్థానిక భక్తుల ప్రగాఢ విశ్వాసం. అప్పట్లో గ్రామస్తులు నిత్య పూజలు నిర్వహించగా, కాలక్రమేణా గత అరవై సంవత్సరాలుగా వివిధ కారణాల వల్ల పూజలు నిలిచిపోయాయి.స్థానికుల కథనం ప్రకారం, ఒక రోజు మధ్యాహ్నం సమయంలో వెంకటేశ్వర స్వామి మారువేషంలో గుట్టపైకి వెళ్తుండగా మార్గమధ్యలో చెప్పులు కుట్టుకునే వ్యక్తి అడ్డుగా నిలిచాడు. స్వామి పక్కకు జరగమని కోరగా అతడు తిరస్కరించడంతో, స్వామి అక్కడి నుంచి బయలుదేరి రెండు అడుగుల్లోనే అమ్మపేట గ్రామ పరిధిలోని మరో గుట్టపై స్వయంగా వెలిశారని భక్తులు చెబుతున్నారు.ఇటీవల బాణాపురం గ్రామానికి చెందిన చట్టు నగేష్, సిట్టూరి సత్యనారాయణలకు గత మే నెలలో స్వామివారు కలలో దర్శనమిచ్చి "నేను





ఇక్కడే ఉన్నాను.. నాకు పూజలు ఎవరు చేయడం లేదు" అని తెలిపినట్లు వారు వెల్లడించారు. దీంతో వారు ప్రతి శనివారం దేవుని గుట్టకు వెళ్లి స్వామివారికి దండం పెట్టుకొని పూజల పునఃప్రారంభానికి కృషి చేస్తున్నారు.మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈ విషయాన్ని గ్రామస్తులకు ముందుగానే తెలియజేయడంతో, బాణాపురం గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తండోపతండాలుగా దేవుని గుట్టకు చేరుకుని స్వయంభు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్త రామాంజనేయ భక్తి బృందం ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించగా, గుట్ట ప్రాముఖ్యతతో పాటు గతంలో జరిగిన పూజా విధానాలను గ్రామ పూర్వీకులు భక్తులకు వివరించారు.స్వయంభు వెంకటేశ్వర స్వామి మహిమ అపారమని, మనస్ఫూర్తిగా ఆరాధిస్తే కోరుకున్న కోరికలు తీరుతాయని పూర్వీకుల నుంచి వచ్చిన గాఢ నమ్మకం ఉందని గ్రామస్తులు తెలిపారు. ఈ విశ్వాసంతో బాణాపురంతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు కూడా అధిక సంఖ్యలో దేవుని గుట్టకు వచ్చి స్వామివారి దర్శనం చేసుకుంటున్నారు.

# యూరియాను ఆఫ్ లైన్‌లోనే సరఫరా చేస్తున్నాం

- యాప్ రావడానికి ఇంకా కొద్ది రోజులు పడుతుంది : ఏవో సరిత

ముదిగొండ ప్రభాతవార్త:

ముదిగొండ మండల రైతులకు యూరియాను ప్రస్తుతం ఆఫ్‌లైన్ విధానంలోనే సరఫరా చేస్తున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముదిగొండ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏవో) సరిత తెలిపారు. సొసైటీలలో గానీ, ఎరువుల షాపుల్లో గానీ గతంలో మాదిరిగానే రైతులు యూరియాను పొందవచ్చని ఆమె స్పష్టం చేశారు.కొన్ని అనివార్య కారణాల వల్ల యూరియా సరఫరాకు సంబంధించిన యాప్ ప్రారంభం కావడానికి ఇంకా కొన్ని రోజులు పడుతుందని తెలిపారు. అయితే యాప్ అందుబాటులోకి వచ్చే వరకు యూరియా పంపిణీకి ఎలాంటి అంతరాయం ఉండదని పేర్కొన్నారు.యూరియా కొరత ఏర్పడుతుందన్న భయంతో కొంతమంది రైతులు తమ అవసరానికి మించియూరియాను కొనుగోలు చేసి ఇళ్లలో నిల్వ చేసుకుంటున్నారని, ఇది సరైన విధానం కాదని ఏవో సరిత అన్నారు. ఈ విధంగా నిల్వలు చేయడం వల్ల నిజంగా అవసరమున్న రైతులకు ఇబ్బందులు తలెత్తే అవకాశముందని ఆమె హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను అందిస్తుందని, ప్రతి రైతు తన అవసరానికి సరిపడినంత మాత్రమే యూరియాను తీసుకొని వినియోగించాలని ఏవో సరిత మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

- ఎస్సై పొదిల వెంకన్న



**బోనకల్, ప్రభాతవార్త :** డీజే సిస్టంకు ఎలాంటి అనుమతులు లేవు డీజే యజమానులు గమనించగలరు డీజేలపై కేసులు నమోదు చేయబడుతాయి మండలంలోని కొంతమంది ప్రజలు గ్రామపంచాయతీ ఎలక్షన్స్ నుండి ఇంకా బయటకు రాలేదు కాబట్టి ఈ వేడుకల సందర్భంగా ఏమైనా చిన్న చిన్న గొడవలు జరిగి గ్రూపు మధ్య తగాదాలుగా మారితే వాళ్లతో పాటు ఆ కార్యక్రమం ఎవరైతే ఏర్పాటు చేశారో వాళ్లపై ఖచ్చితంగా కేసులు నమోదు చేయబడతాయి డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండల పరిధిలో స్థానిక పోలీసులతో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు. ఈ వేడుకల పేరుతో జరిగే కార్యక్రమాల వల్ల పరిసర ప్రాంతాల్లోని ఇండ్లవారికి ఇబ్బందులు కలగకుడదు వేడుకల్లో ఎలాంటి మత్తు పదార్థాల వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని. ప్రధానంగా ఈ వేడుకల వేళ యువకులు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమానతో పాటు 2జైలు శిక్ష విధించబడుతుందని. అలాగే వేగంగా వాహనాలు నడపడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని, సమస్యలు రాకుండా స్థానిక పోలీసుల అధ్వర్యంలో అన్ని ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని. పై అంశాలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబరుకు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కల్సి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని బోనకల్ ఎస్సై మండల ప్రజలకు సూచించారు.

# ఓడినవారికి ఒక రకమైన బాధ.. గెలిచినవారికి మరో రకమైన బాధ

- గుది బండలైన సర్పంచుల కుర్చీలు
- రాజకీయ మత్తులో చేసిన తప్పులకు మత్తు దిగాక అప్పుల ఆందోళన
- అపరిశుభ్యంతోనే కొత్త సంవత్సరం స్వాగతం
- అప్పుల ఊబిలో ఎక్కువమంది నూతన సర్పంచులు

ముదిగొండ ప్రభాతవార్త:

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ సార్వత్రిక ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడినా, సర్పంచ్ అభ్యర్థులు ఎదుర్కొంటున్న సమస్యలు మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఓడిన సర్పంచ్ అభ్యర్థులకు ఒక రకమైన మానసిక వేదన ఉంటే, గెలిచిన సర్పంచులకు మరో రకమైన బాధలు మొదలయ్యాయని మండల వ్యాప్తంగా చర్చ సాగుతోంది.ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజకీయ మత్తులో లక్షల రూపాయలు ఖర్చు చేసిన అభ్యర్థులు, ఇప్పుడు మత్తు దిగిన తర్వాత అప్పుల భారంతో ఆందోళన చెందుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఎన్నికల్లో ఓటమిపాలైన అభ్యర్థులు చేసిన ఖర్చులు తిరిగి రాక, అప్పులు ఎలా తీర్చాలన్న ఆలోచనలో కూరుకుపోయారు. అదే సమయంలో గెలిచిన సర్పంచులు కూడా తాము కూర్చోవాల్సిన సర్పంచ్ కుర్చీలు గుది బండలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల సమయంలో గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు అంటూ పెద్ద పెద్ద హామీలు ఇచ్చిన నూతన సర్పంచులకు, పదవిలోకి వచ్చిన వెంటనే వాస్తవ పరిస్థితి ఎదురైంది. గ్రామాల్లో అపరిశుభ్రత, తాగునీటి సమస్యలు, డ్రైనేజీ అవస్థలు వంటి సమస్యలు పరిష్కారంకాకుండా ఉండటంతో, కొత్త సంవత్సరం కూడా సమస్యలతోనే స్వాగతం పలుకుతున్న పరిస్థితి నెలకొంది.మండలంలో ఒకరు, ఇద్దరు మినహా ఎక్కువమంది నూతన సర్పంచులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని స్థానికంగా వినిపిస్తోంది. గ్రామ అభివృద్ధికి నిధులు లేని పరిస్థితిలో, ఒకవైపు ప్రజల ఒత్తిడి, మరోవైపు అప్పుల భారంతో సర్పంచులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసినవారు ఎదుర్కొన్న బాధలు ఇప్పుడు మరింత తీవ్రమవుతున్నాయని, ఎన్నికలు ముగిసినా రాజకీయ ప్రభావం, ఆర్థిక భారం మాత్రం ఇంకా వారిని వదలడం లేదన్నది గుసగుసలు గట్టిగా వినిపిస్తున్నాయి.

# సిపిఐ ఉద్యమ చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలి...

- జనవరి 18న సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సావాలు
- వందేళ్ల ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలి
- 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతార
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**కొత్తగూడెం, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**
సిపిఐ వందేళ్ల ఉత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో జరిగిన సిపిఐ పట్టణ విస్తృత జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల చరిత్ర కార్మిక, కర్షక, పేద ప్రజల పోరాటాలతో ముడిపడి ఉందన్నారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ వందేళ్ల బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలిరావాలని కోరారు. ప్రతి కమ్యూనిస్టు కుటుంబం ఈ చారిత్రక ఉత్సవాల్లో తప్పకుండా పాల్గొనాలన్నారు. వందేళ్ల ఉత్సవాల ప్రచారంలో భాగంగా ఈ నెల 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాతా ద్వారా సిపిఐ పోరాట చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కమ్యూనిస్టు భావజాలం మరింత అవసరమని, ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ముందుండి పోరాడుతుందన్నారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఉత్సావాల ప్రచారంలో భాగంగా జనవరి 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాపితంగా ప్రచార జత కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని తెలిపారు. సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, పట్టణ నాయకులు నేరెళ్ల రమేష్, గొనె మణి, విజయలక్ష్మి ్ర, వంగ వెంకట్, గడ్డం రాజయ్య, ఎండి యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, గోపి కృష్ణ, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, గుత్తుల శ్రీనివాస్, పి సత్యనారాయణాచారి, తూముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) సందర్భంగా పాల్వంచలో ఉత్తరద్వార దర్శనం

- పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల





**పాల్వంచ టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**
వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) పర్వదినం సందర్భంగా పాల్వంచలో పలు దేవాలయాల్లో జరిగిన ఉత్తరద్వార దర్శనం పూజల్లో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని, పూజలు చేశారు. మంగళవారం తెల్లవారుజామున పాత పాల్వంచలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన పల్లకి సేవలో, ఆంజనేయస్వామి దేవాలయంలో, పాల్వంచ బొల్లోరిగూడెంలోని రామాలయంలో జరిగిన అభిషేకాలు, ద్వారదర్శనం, ప్రత్యేక పూజలలో కొత్వాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో పూజారి కందాల సింహాద్రి ఆనందకుమారాచార్యులు, కిలారి సుజాత, ఎస్వీ రామానుజాచార్యులు, సముద్రాల శ్రీనివాస్, కేశబోయిన కోటేశ్వరరావు, వెంకటనారాయణ, బాడిశ శంకర్ రావు, వెంకటేశ్వర్లు, లింగా రమేష్, హర్ష, పరమేశ్వరి వేణు, కొప్పరపు రాము, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరానికి సంతోషంగా స్వాగతం పలుకుదాం...

- సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం...
- జిల్లా వ్యాప్తంగా నేడు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు
- నూతన సంవత్సర వేడుకలలో డీజేలు వినియోగిస్తే ఉపేక్షించేది లేదు..
- మైనర్లు వాహనాలు నడిపితే కేసులు నమోదు
- హెచ్చరికలు జారీచేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**
సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో వేడుకలను జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరుపున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31 రోజున జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని, అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డిజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షి ంచేది లేదని, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సైబర్ నేరగాళ్లు నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఫోటోలు, మెసేజ్ లు పంపుతూ బ్యాంక్ అకౌంట్లలో ఉన్న నగదును కాజేయాలని కొత్త కొత్త దారులు ఎంచుకుంటున్నారు. కావునా తెలియని వ్యక్తుల వద్ద నుంచి మెసేజ్ లు వస్తే ఓపెన్ చేయొద్దని ఎస్పీ సూచించారు.

**- పోలీసుల వారి సూచనలు, నిబంధనలు..**

1. డిసెంబర్ 31వ తేదీన టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరినీ ఇబ్బంది పెట్టకూడదు, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. 2. డిసెంబర్ 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా డీజే లు నిషేధం. నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తాం. 3. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం. వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది. 4. ప్రభుత్వ, ప్రవేట్ ఆస్తులపై, రాళ్ల వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టినా, అసభ్యంగా ప్రవర్తించినా, అట్టి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. 5. మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్దకాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. 6. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. 7. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసివేయాలి. మైనర్లకు మద్యం అమ్మకూడదు. 8. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది. 9. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం. ఈ అంక్షలను ఎవరైన అతిక్రమించినా, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. అదేవిధంగా 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున ఎస్పీ రోహిత్ రాజు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్

**లక్ష్మీ ్మదేవిపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వారి ఆరోగ్య పరిరక్షణతో పాటు మెనూ ప్రకారం సమయానుకూలంగా భోజనం అందించి పదవ తరగతి విద్యార్థులపై ఇప్పటి నుండే ప్రత్యేక దృష్టి సారించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. మంగళవారం నాడు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు లక్ష్మీ ్మదేవిపల్లి మండలం రేగళ్ల తండా గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల లోని పరిసరాలు మరియు వంటగది, సామాన్లు నిలువ చేసే స్టోర్ రూమ్, డార్మెటరీ, డైనింగ్ హాల్ పరిశీలించి నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారము సమయానుకూలంగా ఆహార పదార్థాలు అందిస్తున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు మెనూ ప్రకారం మంచి పౌష్టికరమైన ఆహారం అందిస్తున్నందున విద్యార్థులు చదువుపై మాత్రమే దృష్టి పెట్టాలని అన్నారు. చలికాలం నడుస్తున్నందున పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని రాత్రిపూట విద్యార్థులు ఎవరు బయటకు రాకూడదని, విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరించవచ్చని అందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్ఎంకు ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదివే విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్యరీత్యా ప్రత్యేక వైద్య పరీక్షలు చేయడానికి ఆశ్రమ పాఠశాలలో, వసతి గృహాలలో పనిచేసే ఏఎన్ఎం లకు సరఫరా చేసిన మెడికల్ కిట్లను పరిశీలించి విద్యార్థులు ఎవరైనా విద్యార్థులు అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్య చికిత్సలు అందించాలని ఏఎన్ఎం కు సూచించారు. వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించాలని, వంట చేసిన తర్వాత విద్యార్థులకు సరఫరా చేసేముందు వార్డెన్, హెచ్ఎం, ఉపాధ్యాయులు మరియు పనిచేసే సిబ్బంది తిన్న తర్వాతనే వారికి వడ్డించాలని అన్నారు. విద్యార్థులు హెచ్ఎంకు చెప్పకుండా ఎవరు ఇష్టం వచ్చినట్టు బయటకు వెళ్లకూడదని, ఖాళీ సమయాలలో కెరీర్ గైడెన్స్ కి సంబంధించిన చార్టులు పరిశీలించి భవిష్యత్తులో మీరు ఏ రంగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో ఇప్పటినుంచే ప్రిపేర్ కావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పదవ తరగతి విద్యార్థులకు ముఖ్యంగా సబ్జెక్టులలో వెనుక పడ్డ పిల్లల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రిపూట స్టడీ అవర్స్ తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమేష్, వార్డెన్ కిషన్ మరియు ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

**- భక్తులతో పోటెత్తిన వైష్ణవాలయాలు**

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్30 ప్రభాతవార్త:**







నగరంలోని వైష్ణవాలయాల్లో ముక్కోటి ఏకాదశి ఉత్స వాలు అంగరంగావైభవంగా మంగళవారం నిర్వహించారు సూర్యోదయంతోనే భక్తులు పెద్దెత్తున ఆలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు నగరంలోని శ్రీ రంగనాధస్వామి దేవస్థానం, స్తంభాద్రి నరసింహస్వామి దేవాలయం, కమాన్ బజ ర్లోని వెంకటేశ్వరస్వామి ఆలయం, జలాంజనేయ స్వామి ఆలయం, సీతారామచంద్రస్వామి, స్వయంభు శ్రీ అభయ వెంకటేశ్వర స్వామిశ్రీ వే ణుగోపాల స్వామి ఆలయం, కాల్వొడ్డులోని సత్యనారాయణ స్వామి తదితర ఆలయాలల్లో స్వామి వారి ఉత్తరద్వారా దర్శనంకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దర్శనానికి భక్తులు పోటెత్తారు. రంగనాయకుల గుట్టపై వేంచేసిన శ్రీలక్ష్మీ మరంగనాథస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకలు అనంతరం అమ్మవారికి పల్లకీ సేవ ను కన్నుల పండువగా జరిపారు. ఉదయం 530 గంటలకు జే గంటల నడుమ శేషశయన రూపంలో శ్రీరంగనాధుడు ప్రత్యేక అలంకరణతో ఉత్తరద్వారా దర్శనమిచ్చారు. అర్చకులు తిరుప్పావై పాశుర విన్నపం చేసి దాని విశిష్టతను తెలియజేశారు రిక్కబజార్ లో వేంచేసి ఉన్న దక్షిణముఖ శ్రీదాసాంజనేయస్వామి దేవాలయంలో ఉదయం 4గంటలకి అభిషేకం, ఉత్తరద్వార దర్శనం, పుష్పాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర కర్త మండలి చైర్మన్ జూలకంటి సతీష్, .ప్రధాన అర్చకులు బూరుగడ్డ శ్రీధరాచార్యులు, ప్రతాపని నరసింహరావు, కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షుడు బొల్లి కొమరయ్య ప్రధాన పురం తిరుపతయ్య అల్లిక అంజయ్య బెల్లి కొండలరావు పల్లపు సత్యం దండా జ్యోతి రెడ్డి అల్లిక వీరబాబు బంధు వెంకటేశ్వర్లు మేకల వీరన్న గుగ్గులోత్ మణికంఠ అయితేనబోయిన వెంకటేశ్వర్లు బానోతు సూర్యం గుగ్గులోత్ విజయ దాచేపల్లి సంతోష్ పోలె బోయిన నాగేశ్వరరావు బత్తిని గణేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్.బి.ఐ.టి.లో ముగిసిన ఏ.ఐ. శిక్షణా తరగతులు

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 30, ప్రభాతవార్త:**



ఇన్ ఫోసిస్ ఫౌండేషన్, మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన 12 రోజుల ఎంప్లాయిమెంట్ లింక్డ్ స్కిల్లింగ్ ప్రోగ్రాం మంగళవారంతో ముగిసిందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఎం.బి.ఎ. ఎం.సి.ఎ. విద్యార్థులకు ఈ కార్యక్రమంలో భాగంగా ఏ ఐ లైఫ్ అండ్ ఎంప్లాయబిలిటీ స్కిల్స్ శిక్షణను అందించామని తెలిపారు. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించినట్లు తెలిపారు. తమ కళాశాలలోని పి.జి. కోర్సులైన ఎం.బి.ఏ., ఎం.సి.ఏ., ఎం.టెక్ లను ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షి స్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్.) లో భాగంగా ఇన్ఫోసిస్, మ్యాజిక్ బస్ ఫౌండేషన్ తమ కళాశాలను ఎంపిక చేసి తమ విద్యార్థులకు అత్యాధునిక టెక్నాలజీలపై ఉచితంగా శిక్షణను అందించటం తమకు గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా మ్యాజిక్ బస్ ఫౌండేషన్ తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు, తద్వారా రానున్న రోజులలో శిక్షణా కార్యక్రమాలు, ప్లేస్ మెంట్లకు సహకరిస్తారని కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.రాజ్ కుమార్ ,మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ రమేష్, సీనియర్ టెక్నికల్ ట్రైనర్ ప్రవీణ్ యాదవ్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి, శివ ప్రసాద్, ఎం. బీ. ఏ., ఎం. సి. ఏ విభాగ అధిపతులు , పి. రామకృష్ణ, యస్. నాగమణి, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ ,జి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం సర్వే పనులను జనవరి 15 లోగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ప్రజల దరఖాస్తులను అనవసరంగా తిరస్కరించ వద్దు**

**- భూ సర్వే పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**



నిబంధనల ప్రకారం సర్వే పనులను జనవరి 15 వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భూ సర్వే పనులపై మండలాల వారీగా సమీక్షి ంచి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. భూ సేకరణ పూర్తి చేయడంలో సర్వే శాఖ కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజలు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు అన్ని సైతం సర్వే సరిగ్గా చేయడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. మండలాల వారీగా సర్వేయర్ పని తీరుపై సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి రెగ్యులర్ గా రివ్యూ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు అందించిన దరఖాస్తులలో అధికంగా తిరస్కరించడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దరఖాస్తులను తిరస్కరించే సమయంలో తప్పనిసరిగా కారణాలు ఉండాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సర్వేకు సంబంధించి మండలాలకు వచ్చిన పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. చిన్న, చిన్న కారణాలకు ప్రజలు అందించిన దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. మండలాల్లో పెండింగ్ ఉన్న భూ సర్వే పనులు జనవరి 15 వరకు నిబంధనల వరకు ప్రకారం పూర్తి చేయాలని, ప్రస్తుతం భూ భారతిలో ఉన్న ప్రభుత్వ భూమి ఫీల్డ్ పొజిషన్ డి మార్క్ చేసి ఎంత అందుబాటులో ఉందో వివరాలు కూడా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో ప్రభుత్వ భూమి అధికంగా ఉన్న 5 సర్వే నెంబర్లను తీసుకొని డి మార్క్ చేసి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి పరిధి, విస్తీర్ణం, ఆక్రమణలకు గురైన భూమి, ఎంత ఆక్రమణకు గురైంది వాటి వివరాలతో జనవరి లోగా సమగ్ర నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, మండల సర్వేయర్లు, సంబంధి తఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థినుల భవిష్యత్తుకు బలమైన పునాది అవసరం

**- కాటేపల్లి నవీన్ బాబు**

**- ప్రియదర్శినిలో క్యాంపస్ నియామకాలు**

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 30, ప్రభాతవార్త:**



ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో కోడింగ్ హబ్ క్యాంపస్ నియామకాలుప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాల, హైదరాబాద్ ప్రాంగణంలో కోడింగ్ హబ్ ఆధ్వర్యంలో క్యాంపస్ నియామక కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థినులకు నాలుగు నెలల పాటు ప్రత్యేక శిక్షణ (ట్రైనింగ్) అందించి, వార్షికంగా రూ.4 లక్షల వేతనంతో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ, విద్యార్థినులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకొని పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సిద్ధమవ్వాలని సూచించారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థినుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోడింగ్ హబ్ సంస్థతో కళాశాల అవగాహన ఒప్పందాన్ని గుర్తుంచుకోవడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. గోపాల్ మాట్లాడుతూ, కోడింగ్ హబ్ వంటి సంస్థలతో భాగస్వామ్యం ద్వారా విద్యార్థినులకు ప్రాక్టికల్ నాలెడ్జ్‌తో పాటు మంచి వేతనంతో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. మొత్తం 134 మంది మూడు విభాగాల్లో రాత పరీక్ష, టెక్నికల్ రౌండ్ హెచ్ఆర్ రౌండ్ లలో స్క్రీనింగ్ చేసిన తర్వాత తుది ఎంపిక గా మొత్తం 28 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కోడింగ్ హబ్ సహ వ్యవస్థాపకుడు పవన్ మాట్లాడుతూ కోడింగ్ హబ్ ఒక ప్రముఖ సాఫ్ట్‌వేర్ శిక్షణ మరియు ప్లేస్‌మెంట్ సంస్థగా గుర్తింపు పొందిందని, ఈ సంస్థ విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా జావా, పైథాన్, ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్ వంటి ఆధునిక కోర్సుల్లో ప్రాక్టికల్ ఆధారిత శిక్షణ అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ , కోడింగ్ హబ్ సిబ్బంది మురళీ కృష్ణ , శ్రీనివాస్ , అఖిల ,వివిధ విభాగాధిపతులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ తివారి మన్మోహన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు భాష ప్రతిష్ట పెంచుతున్న తెలుగు మహా సభలు

**ఖమ్మం కల్చరల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** తెలుగు భాష గౌరవం పెంచేలా నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు మహాసభలకు జిల్లా నుంచి సాహితీవేత్తలు అధిక సంఖ్యలో కదిలి రావాలని హైకోర్టు అడ్వకేట్ నాళ్ల భానుచందర్ పిలుపునిచ్చారు. దేశభాషల్లో తెలుగు భాష గొప్పగా ఉన్నప్పటికీ పాశ్చాత్య భాషల మోజులో పడి తెలుగు భాషను దూరం పెడుతున్న పరిస్థితులు ప్రస్తుత సమాజంలో ఉన్నాయని , మాతృభాష గౌరవాన్ని పెంచాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని తెలిపారు. మన ఖమ్మం జిల్లాకు పక్కనే ఉన్న అమరావతి శ్రీ సత్యసాయి స్పిచువల్ సిటీ క్షేత్రంలో జనవరి 3, 4 ,5 తేదీలలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు జరగడం హర్షనీయమన్నారు.

# జాతీయ కబడ్డీ పోటీలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే పాయం**



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని ఏడూ ళ్ల బయ్యారం జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించనున్న 69వ జాతీయ ఎస్జీఎఫ్ అండర్17 బాలుర కబడ్డీ పోటీలు ఘనంగా జరగనున్న నేపథ్యంలో, ఈ పోటీలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు. ఈ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొనే యువ కబడ్డీ క్రీడాకారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వచ్చి ఆశీర్వదించాలని కోరినట్లు తెలిపారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల నిర్వహణతో పినపాక నియోజకవర్గానికి మాత్రమే కాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కూడా క్రీడా రంగంలో విశేషమైన గుర్తింపు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి జాతీయ స్థాయి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఈ కబడ్డీ పోటీలు మరింత విజయవంతంగా నిర్వహించబడతాయనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. జాతీయ స్థాయి ఈ పోటీల నిర్వహణ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని యువ క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్టాత్మక క్రీడా కార్యక్రమాలు పినపాక నియోజకవర్గంలో జరగడానికి ఇది మార్గం సుగమం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కంది చారిటబుల్ ట్రస్ట్ కంది విశ్వ భరత్ పాల్గొన్నారు.




## గ్రేస్ సర్వీస్ సొసైటీ సేవలు అభినందనీయం

**- మణుగూరు ఎంఈవో స్వర్ణ జ్యోతి**

**- నిరు పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:**



మణుగూరులో గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో 1000 మంది విద్యార్థులకు దుప్పట్లు, హైజినిక్ కిట్లు, టాయ్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ జి స్వర్ణ జ్యోతి, సమితి సింగారం గ్రామ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ శ్రీ గాండ్ల సురేష్, జడ్పీ ఎడ్యుకేషన్ స్కూల్ హెచ్ఎం జి నాగశ్రీ లు పాల్గొని వారి చేతుల మీదుగా పంపిణీ చేసి మాట్లాడారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ వారు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం, విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో శుభ పరిణామం అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేసి భావి భారత పౌరులను తయారు చేసే విద్యాలయాలకు చేయూతనిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న విధానాన్ని బట్టి వారి సేవలను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ మణుగూరు బ్రాంచ్ ఇంచార్జ్ పుల్లారావు, హరీష్ మల్లేశ్వరరావు, మైపా సురేష్ స్కూల్ సిబ్బంది, వార్డ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అధ్యయనం - పోరాటం

**- ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబ శివరావు**



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:**
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మణుగూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మాదాసు అఖిల్ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబ శివరావు అధ్యయనం పోరాటం నినాదంతో జాతీయోద్యమ స్ఫూర్తి నింపుతున్నదని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ఎస్ఎఫ్ఐ ముందంజలో ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్య వ్యతిరేక విధానాలను ప్రతిక్షణం తిప్పికొడుతూ విద్యార్థులకు అండగా ఉంటోందని అన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి పోరాట పటిమను అందిపుచ్చుకొని విద్యారంగ సమస్యలపై పోరాడాలని విద్యార్థులకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మణుగూరు నాయకులు హర్షవర్ధన్ రోహిత్ సాయి హర్షిత్, శ్రావణ్ మనోజ్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు

## వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవాలి

**- మణుగూరు ఏరియా ఎస్వో టూ జీఎం బి. శ్రీనివాసాచారి**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30 :**
ప్రతి నైపుణ్యత పెంపొందించుకొని త ద్వారా పదోన్నతులు సాధించుకోవాలనిమణుగూరు ఏరియా ఎస్వో టూ జీఎం బి. శ్రీనివాసచారి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా ఎంవీటీసీలో జరిగిన మేనేజ్మెంట్ ట్రైనీ(మైనింగ్)మరియు జెఎంఈటి అంతర్గత అభ్యర్థులకు పేస్ 2 వ్రాత పరీక్ష, మౌఖిక అర్హత పరీక్షలకు నిర్వాహకులుగా పరిశీలకులుగా పాల్గొని మాట్లాడారు. అర్హత పరీక్షలలో ఉత్తీర్ణులైన మేనేజ్మెంట్ ట్రైనీ అభ్యర్థులకు అండర్ మేనేజర్ అర్హత ధ్రువీకరణ పత్రం (సర్టిఫికెట్) జే ఎం ఈ టి అభ్యర్థులకు ఓవర్ మెన్, మైనింగ్ సర్దార్ సర్టిఫికెట్ పొందుటకు అర్హులని ఆయన తెలిపారు సర్టిఫికెట్స్ సంబంధిత అభ్యర్థులకు ఉద్యోగోన్నతిలో ఎంతగానో ఉపయోగపడతాయని వారు తెలిపారు వ్రాత పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులను వారు అభినందించారు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి, డీజీఎం (పర్సనల్) సలగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఎరువులు పుష్కలంగా ఉన్నాయి

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి.బాబురావు**



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:**
రైతులు ఎరువుల కోసం ఎలాంటి ఇబ్బంది పడొద్దని, పుష్కలంగా అవసరమైనన్ని ఎరువులు జిల్లాలో ఉన్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి. బాబురావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం గుట్ట మల్లారం గ్రామంలోని రైతు వేదికలో జరిగిన వ్యవసాయ శాఖ అధికారుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. త్వరలో రైతు యాప్ ద్వారా ఇంటి నుంచి రైతు కావలసిన ఎరువులను బుక్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో రాహుల్ రెడ్డి, ఏఈఓ కొమరం లక్ష్మణరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వైకుంఠ ఏకాదశి పర్వదినం



**పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 30:**
పవిత్ర వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మండల వ్యాప్తంగా మంగళవారం ఆలయాలు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కై భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రం పినపాక గ్రామంలోని రామాలయం లో వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శన వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళా భక్తులు ఆలయ ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో సుందరంగా తీర్చిదిద్దారు. శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, శ్రీరామనామ జపంతో తెల్లవారుజాము నుంచే దర్శనం చేసుకోగా ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లను చేశారు. ఈ సందర్భంగా రామాలయం వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్ర ప్రగడ రామమూర్తి, ఆలయ పురోహితులు పత్రి వినోద్ కుమార్ మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాల్లో పవిత్రమైన రోజుల్లో వైకుంఠ ఏకాదశి ఒకటి అని, దీనిని ముక్కోటి ఏకాదశి అంటారని, ఈ రోజున స్వామివారిని దర్శించుకుంటే జన్మజన్మల పాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం అని అన్నారు. డిసెంబర్ 30వ తేదీన జరుపుకునే ఉత్తర ద్వార దర్శనానికి ప్రత్యేకత ఉందని, ఈరోజు శ్రీమహావిష్ణువుకి ఎంతో ప్రీతికరమైనదని, మోక్షమార్గాన్ని మానవజన్మకు చూపించే అద్భుతమైన పవిత్ర దినంగా ప్రతి ఒక్క హిందువు భావిస్తాడని తెలిపారు. ఉత్తర ద్వార దర్శన కార్యక్రమానికి హాజరైన భక్తుల కనుగుణంగా ఏర్పాట్లను చేసిన ఆలయ కమిటీని ప్రజలు అభినందించారు.

## మణుగూరులో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు

**మణుగూరు,ప్రభాతవార్త, డిసెంబర్ 30:** మణుగూరు లయన్స్ క్లబ్, విజన్ లయన్స్ క్లబ్, అశ్వాపురం స్టార్స్, లయన్స్ క్లబ్, గ్రేటర్ సంయుక్తం గా లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపి సింగ్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మణుగూరులో ఉచిత డయాబెటిక్, బీపి స్క్రీనింగ్ టెస్టులు, పేదలకు బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. అనంతరం మణుగూరు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ వద్ద కేక్ కటింగ్ చేసి వివిధ పాఠశాలలకు చెందిన 400 మంది విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నందు మధ్యాహ్న భోజనం పథకం కొరకు లయన్ అయినంపూడి ఆదిత్యన్, డాక్టర్ జయశ్రీ ల ఆధ్వర్యంలో 100 కేజీల రైస్, 50 కేజీల కందిపప్పు వితరణగా అందజేశారు. అ ఆ తర్వాత గవర్నమెంట్ హాస్పిటల్ నందు రోగులకు బ్రెడ్, పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కార్యక్రమంలో చాటర్



ప్రెసిడెంట్ పిల్లిశెట్టి హరిబాబు గారు, జెడ్ సీ లయన్ ముత్తం శెట్టి నాగేశ్వరరావు , లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ ప్రెసిడెంట్ ఎన్.సత్య ప్రకాష, లయన్స్ క్లబ్ మణుగూరు విషన్ ప్రెసిడెంట్ సురేష్, సెక్రెటరీ కృష్ణ, ట్రెజరర్ కిరణ్ , లయన్స్ క్లబ్ మణుగూరు సెక్రటరీ ఎం శ్రీనివాసరావు , ట్రెజరర్ అడబాల నాగేశ్వర రావు, డీ సీ డాక్టర్ సమ్మయ్య , సభ్యులు సీ హెచ్ రాంబాబు , కూరాకుల శ్రీనివాస్, కాలేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పి.డి.ఎస్.యు రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయండి

**గుండాల డిసెంబర్ 30 ప్రభాతవార్త :**

వరంగల్ కేంద్రం లో జనవరి 5,6,7 న జరగబోయే పి.డి.ఏస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.డి.ఏస్.యు జిల్లా సహాయ కార్యదర్శి ప్రేమ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ 50 ఏళ్ల చరిత్ర కలిగిన పి.డి.ఎస్.యు 23వ మహాసభలను వరంగల్ కేంద్రంలో జరుపుకోబోతుందని, జార్జి రెడ్డి ప్రేరణతో, జె.సి.ఏస్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పడిన పి.డి.ఎస్.యు ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా అనేక విద్యార్థి ఉద్యమాలు నిర్వహించింది. శాస్త్రీయ విద్య సాధన, సమ సమాజ స్థాపన లక్ష్యంగా ముందుకు సాగింది. లక్ష్యసాధనలో జంపాల, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, రంగవల్లి, చేరాలు, రమణయ్య, సాంబయ్య, మధుసూదన్ రాజ్ యాదవ్ లాంటి ఎందరో విద్యార్థి కుసుమాలు తమ నునువెచ్చని ప్రాణాలను ఈ విద్యార్థి ఉద్యమానికి అందించారు. నేడు రాష్ట్రంలో, దేశంలో హిందుత్వ బ్రాహ్మణీయ పార్లమెంటరీ ఫాసిజం అమలవుతుంది. లౌకిక గణతంత్ర దేశాన్ని మోడీ ప్రభుత్వం హిందూ దేశంగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నది. ఇందులో భాగంగానే విద్యను కాషాయీకరణ,కార్పొరేటైజేషన్ చేస్తున్నది.



దీనిలో భాగంగానే న్యూ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకు వస్తున్నది. విద్యను సంతలో సరుకు లాగా మార్చేస్తున్నది. పేద విద్యార్థులు చదువుకు దూరం అయ్యే స్థితిని దేశంలో కేంద్ర ప్రభుత్వం నెలకొల్పుతున్నది. ఈ సందర్భంలో విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలకుల విధానాలను వ్యతిరేకిస్తూ విద్యార్థి లోకం పోరాటానికి సిద్ధం కావాల్సిన సందర్భం మన ముందు ఉంది. ఇట్లాంటి ప్రత్యేక సందర్భంలో పి.డి.ఎస్.యు మహాసభలను జరుపుకోబోతున్నది. విద్యార్థి లోకం అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఏస్.యు మండల గుండాల మండల సహాయ కార్యదర్శి షాహిద్,కోశాధికారి రాహుల్, మండల నాయకులు రామకృష్ణ,హేమంత్,హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు సింగరేణి మహిళా ఉద్యోగులకు ఆరోగ్య అవగాహన సదస్సు

**ఇల్లందు అర్బన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) ఇల్లందు ఏరియాలో మహిళా ఉద్యోగుల ఆరోగ్య శ్రేయస్సు కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య ఆదేశాల మేరకు స్థానిక మైనింగ్ వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్ (ఎంవీటీసీ) ప్రాంగణంలో మంగళవారం జరిగిన ఈ సదస్సును ఎంవీటీసీ, ఇల్లందు ఏరియా హాస్పిటల్ సంయుక్తంగా ఆయోజించాయి.ఈ కార్యక్రమానికి ఇల్లందు ఏరియా హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ శారదా దేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మారుతున్న జీవనశైలిలో మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు. ముఖ్యంగా గైనకాలజీ సమస్యలు, థైరాయిడ్, రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్) వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన



జాగ్రత్తలు, క్రమం తప్పకుండా చేయించుకోవాల్సిన వైద్య పరీక్షలపై వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. అదనంగా జీవనశైలి మార్పులు, పోషకాహారం ప్రాముఖ్యతపై కూడా దృష్టి సారించారు.ఎంవీటీసీ మేనేజర్ పి. మహేశ్వర్ మాట్లాడుతూ, జనరల్ మేనేజర్ చొరవతో మహిళా ఉద్యోగుల శ్రేయస్సు కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇల్లందు ఏరియాలోని వివిధ విభాగాలకు చెందిన మహిళా ఉద్యోగులు పాల్గొని, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలి

**- ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్**

**ఇల్లందు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**

నూతన సంవత్సర వేడుకలను ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు లేకుండా ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని ఇల్లందు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తాటిపాముల సురేష్ కోరారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడిన ఆయన, ముఖ్యంగా కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలు జరుపుకోవాలని సూచించారు.యువత ద్విచక్రవాహనాలపై ప్రమాదకర విన్యాసాలు చేయడం, అతి శబ్దాలు సృష్టించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని, అలా చేస్తే ప్రజలు భయభ్రాంతులకు గురవుతారని హెచ్చరించారు. ఇలాంటి ఉల్లంఘనలకు పాల్పడితే వాహనాలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించడం, గొలుసు కట్టు



దుకాణాల్లో మద్యం విక్రయించడం లేదా సేవించడం కూడా నిషేధమని, అలా చేసిన వారిపై కేసులు పెడతామని ఆయన హెచ్చరిక జారీ చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఇల్లందు పట్టణం, మండలంలో నాలుగు వైపులా డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్‌లు నిర్వహిస్తామని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కోరారు.మద్యం తాగి పోలీసులకు దొరికితే జైలుకు వెళ్లాల్సి వస్తుంది.సంతోషకరమైన సమయాన్ని పోలీస్ స్టేషన్‌లో గడపవద్దుఅని సీఐ సురేష్ సూచించారు. అదేవిధంగా మహిళలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, తమ ఆనందం కోసం ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని ఆయన పేర్కొన్నారు.ఇల్లందు పట్టణం, మండల ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరిన సీఐ తాటిపాముల సురేష్, ప్రశాంతంగా వేడుకలుజరుపుకోవడం ద్వారా అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు.

# ముక్కోటి సందర్భంగా ఆలయాల్లో భక్తులు కిటకిట

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:**

అత్యంత పవిత్రమైన ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో దైవదర్శనాలు చేసుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. రైతుల ఇళ్లలో గోవులకు పసుపు, కుంకుమలు చల్లి గో పూజ చేశారు. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. జూలూరుపాడు గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం, వెంగన్నపాలెం దత్తానగర్ లోని శ్రీ షిరిడి సాయి మందిరం, పాపకొల్లులోని శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయం, పడమట నర్సాపురం గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం, అనంతారం గ్రామంలోని



భక్తాంజనేయ స్వామి ఆలయం, కాకర్లలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంతోపాటు పలు గ్రామాల్లోని ఆలయాల్లో దైవానికి నైవేద్యం సమర్పించి భక్తులు పూజలు చేశారు. పలు ఆలయాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**టేకులపల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త :** టేకులపల్లి మండలం బొమ్మలపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు రైతులకు ముత్యాలపాడు ఎక్స్ రోడ్ నూతన సబ్స్టేషన్ సంబంధిత కొత్త లైన్లు వేస్తున్నారు కావున విద్యుత్ ఉదయం తొమ్మిది గంటల నుండి 12 గంటల వరకు సరఫరా అంతరాయం కలుగునని కావున ముత్యాలంపాడు పాత తండా రామపురం కొత్త తండా తార్య తండా స్టేషన్ తలకలపూడి ఒకే తండా పాత తండా లక్షీ ్మపురం గ్రామాలకు అంతరాయం వినియోగదారులు సహకరించగలరు బుజ్జి కన్నయ్య ఉ ప్రకటనలో తెలిపారు.





## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా : కోడెం ముత్యమాచారి..

**గుండాల డిసెంబర్ 30 ప్రభాతవార్త :**



గత 25 సం నుండి కాంగ్రెస్ పార్టీ లో సామాన్య కార్యకర్త నుండి అంచెలంచెలుగా మండల అధ్యక్షుల స్థాయికి ఎదిగిన కొడెం ముత్యం చారి తన వ్యక్తిగత, హార్దిక, కారణాల వలన కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నానని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నా మీద నమ్మకంతో మండల అధ్యక్ష పదవి ఇప్పించిన జిల్లా, రాష్ట్ర నాయకులకు నమస్కారం. నాటి నుండి నేటి వరకు నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు నుండి కాంగ్రెస్ పార్టీ లో సామాన్య కార్యకర్తగా కొనసాగుతానని తెలియజేస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు.

# పి.డి.ఎస్.యు 23వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**- జిల్లా నాయకుడు గణేష్ పిలుపు**

**ఇల్లందు అర్బన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**

వరంగల్ కేంద్రంగా జనవరి 5, 6, 7 తేదీలలోనిర్వహించనున్న పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇల్లందు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం గోడపత్రికను ఆవిష్కరించారు.ఘనమైన చరిత్ర కలిగిన పి.డి.ఎస్.యుఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా నాయకుడు గణేష్ మాట్లాడుతూ, 50 ఏళ్ల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన పి.డి.ఎస్.యు, జార్జి రెడ్డి ప్రేరణతో మరియు జె.సి.ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆవిర్భవించిందని గుర్తు చేశారు. శాస్త్రీయ విద్య సాధన, సమ సమాజ స్థాపన లక్ష్యంగా ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా అనేక విద్యార్థి ఉద్యమాలను నిర్మించిందన్నారు. ఈ లక్ష్యసాధనలో జంపాల, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, రంగవల్లి, చేరాలు, రమణయ్య, సాంబయ్య, మధుసూదన్ రాజ్ యాదవ్ వంటి ఎందరో అమరులు తమ ప్రాణాలను అర్పించారని కొనియాడారు.విద్యావ్యవస్థపై పాలకుల దాడినేడు దేశంలో, రాష్ట్రంలో విద్యావ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం లౌకిక గణతంత్ర దేశాన్ని హిందూ దేశంగా మార్చే ప్రయత్నంలో భాగంగా విద్యను కాషాయీకరణ చేస్తోందని విమర్శించారు. కార్పొరేటైజేషన్ న్యూ ఎడ్యుకేషన్ పాలసీ పేరుతో విద్యను సంతలో సరుకుగా మార్చి, పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఫాసిజం, హిందుత్వ బ్రాహ్మణీయ పార్లమెంటరీ ఫాసిజం అమలవుతున్న ఈ తరుణంలో విద్యార్థి లోకం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.మహాసభలకు తరలిరావాలనిపాలకుల విద్యా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి వరంగల్‌లో జరగబోయే ఈ మహాసభలు వేదిక కావాలని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ 23వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని గణేష్ కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు లక్షీ ్మ నరసింహా, అఖిల్, రామ్ చరణ్, ఆయుష్, గంగోత్రి, అంజలి తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి వాల్స్‌కు మరమ్మత్తులు చేపించిన సర్పంచ్

దమ్మపేట, డిసెంబర్ 30 (ప్రభాతవార్త):
దమ్మపేట పంచాయతీ పరిధిలోని మంచినీటి వాల్స్ కు సర్పంచ్ పగడాల



రమాదేవి రాంబాబు మంగళవారం మరమ్మత్తులు చేశారు. పంచాయతీ పరిధిలోని మోడల్‌కాలనీలో గల మంచినీటి వాల్స్ సరిగా పనిచేయక పోవడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ వాటిని తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణిత పోటీల్లో మండల విద్యార్థి ప్రతిభ

దమ్మపేట, డిసెంబర్ 30 (ప్రభాతవార్త):
శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని జిల్లా స్థాయిలో



జరిగిన గణిత ప్రతిభ పరీక్షల్లో మండల విద్యార్థిని ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి అందుకుంది. మండల పరిధిలోని పట్వారిగూడెం పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కొమరం వర్షిత జిల్లా స్థాయిలో జరిగిన గణిత పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ కనబర్చిన వర్షిత ప్రథమ స్థానంలో నిలవగా జిల్లా స్థాయి అధికారుల చేతుల మీదుగా ప్రథమ బహుమతిని విద్యార్థినికి అందజేశారు. జిల్లా స్థాయి బహుమతి రావడం పట్ల విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారిని కీసర లక్ష్మి ్మ, ఎపిపిసి చైర్మన్ కోటేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు.

## శాంతియుత వాతావరణంలో న్యూఇయర్ వేడుకలు జరుపుకోవాలి

### ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట, డిసెంబర్ 30 (ప్రభాతవార్త):
శాంతియుత వాతావరణంలో కొత్త సంవత్సరాన్ని స్వాగతించాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ముందుగా అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉల్లాసంగా జరుపుకోవాలని కోరారు. అదే సమయంలో డిసెంబర్ 31 రాత్రి శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం రహదారులపై అల్లరి, అనవసరమైన గొడవలు, శబ్ద కాలుష్యం కలిగించే కా ర్య క్ర మా లు నిర్వహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజల భద్రతే ప్రభుత్వ లక్ష్య మని పోలీసు శాఖకు సహకరించి శాంతియుత వాతావరణంలో కొత్త సంవత్సరాన్ని స్వాగతించాలని కోరారు.



## సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి.

వైరా రూరల్ డిసెంబర్ 30 (ప్రభాతవార్త)
పొదిలి హరినాథ్ వైరా మున్సిపాలిటీ 14 వ వార్డు బాలాజీ నగర్ నందు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గోడ గడియారాల ను వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్, మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు రాంపూడి రోశయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదిలి హరినాథ్ మాట్లాడుతూ.వైరా నియోజకవర్గంలో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో వైరా మున్సిపాలిటీ 14 వ వార్డు నందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఫోటో ఉన్న గోడ గడియారాలును నూతన సంవత్సర సందర్భంగా వార్డు



ప్రజలకు అందించామని ఈ సందర్భంగా తెలిపారు ప్రభుత్వ కార్యక్రమాలను వార్డు ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆశీర్వదించాలని తెలిపారు 14 వ వార్డులో మిగిలిపోయిన పనులన్నీ ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలుతీసుకుంటున్నామని ఈ సందర్భంగా తెలిపారు . కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తుందని ఈ సందర్భంగా వారికి వివరించారు ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు గద్దె నీరజ, సోమవరం గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు పమ్మి వెంకయ్య, భూక్యా రాముడు, ధీరావత్ వెంకటేశ్వర్లు, వాంకుడోతూ భిక్యా, తేజవత్ నాగేశ్వరరావు, రేగళ్ళ శ్రీను, ఏదునూరి కోటయ్య, పమ్మి విజయ్ కుమార్, కర్లకంటి రాజా, కర్లకంటి నవీన్, తేజవత్ స్వామి, పమ్మి గోపాల్ రావు, బోడా శ్రీను, వెంకటి, పాల్గొన్నారు....

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### కామేపల్లి ఎస్సై శ్రీకాంత్

కామేపల్లి, డిసెంబర్ 30 (ప్రభాతవార్త):
నూతన సంవత్సర వేడుకలను కామేపల్లి మండలంలో ప్రజలు ప్రశాంత వాతావర ణంలో జరుపుకోవాలని,నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసు కుంటామని కామేపల్లి ఎస్సై పి.శ్రీకాంత్ మంగళవారం అన్నారు.మండల ప్రజలం దరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ... డిసెంబర్ 31 రాత్రి ప్రధాన రహదారులపై వేడుకలు నిషేధించబడ్డా యని ఎస్సై తెలిపారు.ముఖ్యంగా మ ద్యం తాగి వాహనాలను నడపవద్దని, మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై తల్లిదండ్రు లను క్షోభకు గురిచేయవద్దన్నారు.మద్యం దుకాణదారులు నిర్ణీత సమయం వరకే విక్రయాలు చేయాలన్నారు.అర్ధరాత్రి గుం పులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జ రగకుండా కామేపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఉన్నత లక్ష్యాలను నిర్దేశించు కునేలా స్నేహపూర్వక వాతావరణంలో శు భాకాంక్షలు తెలుపుకోవాలని విద్యార్థులు, యువతకు సూచించారు.శాంతిభద్రతల కు విఘాతం కలగకుండా పెట్రోలింగ్ బృం దాలు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తా యని తెలిపారు.డీజేలకు అనుమతి లేద ని, బాణసంచా కాల్చడంపై నిషేధం ఉం టుందని తెలిపారు.నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందు కు ప్రత్యేక తనిఖీలు చేపడతామని, డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలపై ఉక్కుపాదం మో పుతామని హెచ్చరించారు.వైన్ షాపులు నిర్దేశిత సమయానికి మూసివేయాలని, మైనర్లకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.డ్రంకెన్




అండ్ డ్రైవింగ్ పరీక్షలు కట్టుదిట్టంగా అమలు చేస్తామని,మైనర్లకు వాహనాలు ఇచ్చే య జమానులపై కఠిన చర్యలు తీసుకుంటా మని తెలిపారు.అర్ధరాత్రి యువకులు నిర్ల క్ష్యంగా అధిక వేగంతో వాహనాలు నడప కుండా,పటిష్టమైన పోలీసు బందోబస్తు కొనసాగుతుందని ఎస్సై శ్రీకాంత్




## అంగరంగ వైభవంగా ఉత్తర ద్వార దర్శ నం

దమ్మపేట రూరల్ డిసెంబర్ 30 (ప్రభాతవార్త :





ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పరిష్కరించుకొని మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ ్మ నారాయణ స్వామి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి విగ్రహాలను శేష పాన్పుపై అలంకరించి ఉత్సవమూర్తుల ద్వారా ఉత్తర ద్వార దర్శనము భక్తులకు కల్పించారు. శ్రీ లక్ష్మీ ్మనారాయణ స్వామి వారి భజన బృందం వారిచే స్వామి వారిని మేళ తాళాలు, కోలాట నృత్యాలు, డప్పు వాయిద్యాలు, వేదమంత్రాల మంత్రోచ్చారణతో ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కోలాహలం నడుమ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వైభవంగా ముక్కోటి ఏకాదశి పూజలు

### వాసవిదేవాలయానికి పోటెత్తిన భక్తులు

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 30 (ప్రభాతవార్త):
మండల కేంద్రం అశ్వారావుపేటలో మంగళవారం ముక్కోటి ఏకాదశి పూజలు వైభవోపేతంగా నిర్వహించారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో తెల్లవారుజామునుండి భక్తులు పోటెత్తారు. దేవాలయంలో దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. స్థానిక రామాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారదర్శనాన్ని ఘనంగా నిర్వహించారు.



# వైరా మండలంలో కోదండ రామాలయాల్లో ముక్కోటి ఏకాదశి పర్వదినం వేడుకలు

## భక్తులకు ఉత్తర ద్వారా దర్శన ప్రాప్తి

*వైరా రూరల్ డిసెంబర్ 30 ప్రభాతవా*

వైరా మండలంలో పులిగొట్ట లక్ష్మీ ృనరసింహస్వామి గొల్లపూడి రామాలయం గొల్లినపాడు గరికపాడు పాలడుగు తాటిపూడి గొల్లపూడి వైరా శ్రీ కోదండ రామాలయంలో శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం దాసాంజనేయ స్వామి దేవాలయం నందు ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు అష్టోత్తర పూజలు ఉదయం నాలుగున్నర గంటలకు విశేష పుణ్యప్రద వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం భక్తులకు కనువిందు చేసింది వైకుంఠనాథుడు శ్రీ లక్ష్మీ ృ నారాయణ స్వామి పవళించిన రీతిగా శ్రీ శేష పాన్పుపై మరియు గరుడ వాహనం కొలువై ఉత్తర ద్వారాన్ని దర్శించుకుని పుణ్య ప్రాప్తి చెందారు తెల్లవారుజాము నుండి భక్తులు బారులు తీరారు అత్యంత పవిత్రమైన పర్వదినంగా భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు ఈ పవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజున శ్రీ మహావిష్ణువు దివ్య కృపతో ఆరోగ్యం శాంతి సుఖ సమృద్ధులు ప్రసాదించాలని భక్తులు మనస్ఫూర్తిగా దర్శించుకున్నారు ఆలయ పూజారి సతీష్ కుమార్ చార్యులు విశిష్టత వివరిస్తూ మార్గశిర శుద్ధ పక్షంలో వచ్చే ఈ ఏకాదశి హరి ఏకాదశి మోక్ష ఏకాదశి సౌఖ్య ఏకాదశి ని వ్యవహరిస్తారు. శ్రీమన్నారాయణకు సూర్యుడి కుడి కన్ను చంద్రుడు ఎడమ కన్ను నేత్రాలు వేరైనా దృష్టి ఒకటేనని సూర్యచంద్రాదులు వేరువేరుగా గోచరవుతున్న సమగ్రంగా కాంతి ఒక్కటేనని విరాట స్వరూపుడైన విష్ణు ఎన్నో రూపాల్లో వ్యక్తం అవుతున్న భగవత్ చైతన్యం ఈశ్వర తత్వం ఒకటేనని వివరించారు అందుకే ఈ ఏకాదశిని భగవదలోకి దినోత్సవం అని మోక్ష ఏకాదశి అని పేర్కొంటారు ఈ మార్గశిర ఏకాదశి నాడే అర్జునునికి శ్రీకృష్ణుడు కురుక్షేత్రంలో విశ్వరూప సందర్శన భాగ్యాన్ని కల్పించి గీత బోధ చేశాడని తెలిపారు. అనంతరం భక్తులు దేవాలయాల్లో స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు ఈ ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా అన్ని దేవాలయాల్లో సకల ఏర్పాటు చేశారు శ్రీ కోదండ రామాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు









## వైభవంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలు.

**తెల్లవారుజాము నుంచే ఆలయాలకు పోటెత్తిన భక్తులు.**

**ఉత్తర ద్వారం నుంచి స్వామి వారి దర్శనం.**


**కిటకిట లాడిన దేవాలయాలు..**

**ప్రత్యేక పూజలు చేసిన అర్చకులు.**

*ఏన్కూరు,డిసెంబర్ 30, ప్రభాత వార్త :*

ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలు మండలంలో అత్యంత వైభవంగా జరి గాయి.రంగురంగుల విద్యుత్ దీపాలు..పుష్పాల అలంకరణతో ఆలయాలు దేదీప్యమానంగా వెలిగిపోతూ..ఆధ్యాత్మిక శోభతో కళకళలాడాయి.ముక్కో టి వైకుంఠ ఏకాదశి పవిత్ర పర్వదినం కావడంతో భక్తులు తమ దైవాన్ని దర్శి ్చుకునేందుకు వేకువ జాము నుంచే దేవాలయాలు బాట పట్టారు.మంగళ వాయిద్యాల మధ్య తెరుచుకున్న ఉత్తర ద్వారం నుంచి..ఆలయ ప్రవేశం కో సం భక్తజనం బారులు తీరారు.మండల పరిధిలోని రేపల్లెవాడ నాచారం గ్రా మాల మధ్య వీరభద్రుని స్వామి గుట్టపై వెలిసిన అద్భుత శ్రీ వెంకటేశ్వర స్వా మి..పద్మావతి అమ్మవార్ల దేవాలయాలలో..హిమాంనగర్ గ్రామంలోని శ్రీ పం చముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో..గార్లఒడ్డు గ్రామంలోని శ్రీ లక్ష్మీ ృ న రసింహ స్వామి దేవాలయంలో..ఏనుకూరు గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబా బా మందిరం లో..శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయములో..తిమ్మరావుపే ట..తూతక్కలింగన్నపేట గ్రామాలలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయా లలో భక్తులతో సందడి నెలకొంది.తెల్లవారుజాము నుంచే ఆలయాలలో సుప్ర భాత సేవ..ఆరాధన వంటి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి.భక్తులు పె ద్ద ఎత్తున పాల్గొని స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఆల యాలలో ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా మంత్రోచ్ఛరణాల మధ్య వైకుంఠ ద్వారమును గం: 5:30 నిమిషాలకు తెరిచారు.స్వామివార్లకు అభిషేకం..అ ర్చన..అలంకరణ అనంతరం ఉత్తర ద్వారం ద్వారా భక్తులు స్వామి వార్లను దర్శించుకున్నారు.ఈరోజు విష్ణువుని దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి లభిస్తుం దని భక్తుల నమ్మకం.భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు పంపిణీ చే శారు.అన్ని దేవాలయాలలో వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా ఆధ్యాత్మి క వాతావరణము నెలకొంది. ఈ సందర్భంగా గార్ల ఒడ్డు నరసింహస్వామి ఆ లయ అర్చకులు బీటుకూరి నాగరాజు మాట్లాడుతూ..వైకుంఠ ఏకాదశి మో క్షానికి మార్గం చూపే పవిత్ర దినం..ఉత్తర ద్వార దర్శనానికి విశిష్టత ఉంది. హిందూ ధర్మంలో అత్యంత పవిత్రమైన రోజుల్లో వైకుంఠ ఏకాదశి ఎంతో ము ఖ్యమైనదని..దీనినే ముక్కోటి ఏకాదశి కూడా పిలుస్తారు అన్నా రు.ఈ పర్వ దినం నాడు ఉత్తర ద్వారం దర్శనం చేసుకుంటే జన్మజన్మల పాపాలు తొలగి పోయి..ముక్కోటి పుణ్య ఫలాలు వస్తాయని అన్నా రు.ఈరోజు ఆలయంలోకి ఉత్తర ద్వారం ద్వారా వెళ్లి శ్రీ మహావిష్ణువును దర్శించుకుంటే సమస్త పాపా లు పోవడమే కాకుండా..జన్మ రాహిత్యం సైతం లభిస్తుందంటారు.వైకుంఠ ఏ కాదశి రోజున మహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతోభూ లోకాని కి దిగి వచ్చి భక్తులకు దర్శనం ఇస్తాడని అంటారు.అందుకే ఈ ఏకాద శికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందని చెబుతారు.అంతేకాదు ఈ ఒక్క ఏకాదశి..మూడు కోట్ల ఏకాదశులతో సమానమని అంటారని ఆయన అన్నా రు.





## ఆటల పోటీలతో మానసిక శారీరక ఆరోగ్యం

**యువతకు క్రీడల పట్ల ఆసక్తి పెరగాలికళాశాల ప్రిన్సిపాల్**

*కారేపల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త*

విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో పాల్గొంటే మానసిక శారీరక ఆరోగ్యం బలపడుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ విజయ కుమారి అన్నారు. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం కళాశాల వార్షికపోటీలను కారేపల్లి గ్రామ సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు స్వీటీ హలో క్రీడల పట్ల మరింత అసక్తి పెరగాల్సిన అవసరం ఉందని, క్రీడల వల్ల సమయస్ఫూర్తి, ఐకత్య నేర్చుకుంటామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నైపుణ్యం గల క్రీడాకారులు బయటకు రావాలని ఆకాంక్షి స్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు.క్రీడల ద్వారా జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్చుకోవచ్చని, స్వీయ నియంత్రణ, టీం స్పిరిట్, ఓటమి నుంచి కోలుకొని విజయం వైపు కొనసాగడం వంటి అనేక మంచి గుణాలు నేర్పిస్తుందని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని క సూచించారు.ఇటీవల కళాశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో,రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపించడానికి కారణం ఈ కళాశాల ఆటల పోటీలు కారణం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేదునూరి నరేష్ సురేష్ బాబ్, మొరిశెట్టి శంకర్ నారాయణ కళాశాల సిబ్బంది కొండపల్లి శేషు ప్రసాద్,సుధారాణి,దుర్గాప్రసాద్, పార్ధసారథి, లక్ష్మి ృనారాయి ^ణ,యాకయ్య, రాంబాబు, బాబురావు,ఖాసీం, వనిత, రమ, పాషా, సుధీర్, కృష్ణవేణి, మదార్, ఖాదర్ అలీ బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోశాలకు గ్రాసం అందజేత

*వైరా టౌన్ డిసెంబర్ 30 (ప్రభాతవార్త)*

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ



సింగ్ పుట్టినరోజు పురస్కరించుకొని ముక్కోటి ఏకాదశి నాడు భగవాన్ శ్రీ సత్య సాయిబాబా గోశాలకు గోశాల గోవులకు గో గ్రాసం వరిగడ్డిని,30వేల రూపాయలతో దాతలు చింత నిప్పు వెంకటయ్య గోకుల వేదమూర్తి కస్తూరి దంపతులు కొణతాలపల్లి సుబ్బారావు సుజిత్ మంగళవారం అందించారు. ఈ సందర్భంగా వేద పండితులు ముక్కోటి ఏకాదశి నాడు వేదమంత్రోచ్ఛారణతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కన్యధారి శ్రీనివాసరావు, కన్యదారి హనుమాయమ్మ దంపతులు వేద పండితులు దుబ్బాకుల కుమార శర్మ రాధిక కామేశ్వరి దంపతులు పాల్గొన్నారు.

## పంచాయితీ రికార్డులు అప్డేట్ చేయాలి

**నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేయాలిఎంపీ ఓ**

*కారేపల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త*

పంచాయతీ రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేయాల్సి ఉంటుందనిఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ అన్నారు. సింగరేణి మండలం రావోజీ తండా గ్రామపంచాయతీ నందు మంగళవారం పంచాయతీ రికార్డులు రికార్డులు మండల పంచాయతీ అధికారి తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎంపీ ఓ మాట్లాడుతూ . రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకొని ఉండాలని ఆదేశించారు ప్రస్తుతం, సర్పంచ్ గారి అధ్యక్షతన, పాలకవర్గ సభ్యులచే, సమావేశం ఏర్పాటు చేసుకొని, ఉన్న నిధుల ప్రకారం, చేసే పనులు నిబంధనల ప్రకారం గుర్తించుకొని, తీర్మానం చేసి పనులు పూర్తి చేయాలన్నారు. ఇంటి పన్నులు, 100!! వసులు చే యాలని ఆదేశించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచి భూక్య బాలు నాయక్ ను ఎంపీఓ శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, ఎంపీడబ్ల్యూ సిబ్బంది శ్రీను పాల్గొన్నారు.





## యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు

**- మండల వ్యవసాయ శాఖ అధికారి దీపక్ ఆనంద్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:**
ఈ వ్యవసాయ సీజన్లో సాగు చేసిన పంటలకు అవసరమైన యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయశాఖ అధికారి దీపక్ ఆనంద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలూరుపాడు సొసైటీలో యూరియా లభ్యత ఉందని తెలిపారు. రైతులు తమ భూమికి సంబంధించిన పాస్ బుక్ లేదా సంబంధించిన పత్రాలు మరియు ఆధార్ కార్డుతో యూరియా కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం ఎరువులకు సంబంధించిన యాప్ ఇంకా లభ్యతలోకి రాలేదని, కావున మునుపటి ప్రకారమే యూరియా అమ్మకాలు జరుగుతాయని తెలిపారు. ఎరువుల దుకాణాల్లో కూడా రైతులు యూరియాను కొనుగోలు చేయవచ్చని తెలిపారు.




## జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌లో పాపకొల్లు పూజిత ప్రతిభ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 30:**
మండల పరిధిలోని పాపకొల్లు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని పూజిత జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో ప్రతిభను కనబరచి మూడో బహుమతి పొందింది. ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా "తెలంగాణ గణిత ఫోరం" ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ లో ఆమె రాణించింది. ఈ సందర్భంగా విద్యార్థిని పూజితను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీరా సాహెబ్ మరియు ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు..




## కంపగూడెం పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..

**- సర్పంచ్ తానం పద్మ**

**ములకలపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**
మండలంలోని కంపగూడెం గ్రామంలో ఉన్న అప్పర్ ప్రైమరీ స్కూల్ మరియు అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చౌటిగూడెం సర్పంచి తానం పద్మ పేర్కొన్నారు. మంగళవారం కంపగూడెం గ్రామంలో పర్యటించిన ఆమెకు, వివేకానంద బాలసభ సభ్యులు కలిసి పాఠశాల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. పాఠశాల ఆవరణలో ప్రహరీ గోడ లేకపోవడం వల్ల పశువులు లోపలికి వస్తున్నాయని, గేట్లు లేక భద్రత కరువైందని విద్యార్థులు సర్పంచి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే, పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఆవరణలోని బోరు బావి పనిచేయకపోవడం వల్ల తాగునీటికి సమస్యగా మారిందని తెలిపారు. ఈ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన సర్పంచి పద్మ



మాట్లాడుతూ.. వెంటనే అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయిస్తామని, పాడైన బోరుకు వెంటనే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెస్తామని స్పష్టం చేశారు. విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా పాఠశాల వాతావరణాన్ని మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో పంచాయతీ కార్యదర్శి మురళి, స్థానిక నాయకులు గడ్డం బాబురావు, తానం భాస్కర్, తానం చెంచయ్య, గుడ్ షెఫర్డ్ సంస్థ ప్రతినిధులు సాగర్, సుజాత మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## తిమ్మంపేట పంచాయతీ భవన అదనపు గదుల నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన

**ములకలపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని తిమ్మంపేట గ్రామ పంచాయతీ అభివృద్ధి పథంలో మరో అడుగు ముందుకు వేసింది. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించనున్న అదనపు గదుల పనులకు మంగళవారం సర్పంచ్ తుర్రం శ్రీనివాస్ ఘనంగా శంకుస్థాపన చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి ఆయన నిర్మాణ పనులను ప్రారంభించారు.

**- నూతన పాలకవర్గం తొలి అడుగు**

గ్రామ పంచాయతీకి నూతన పాలకవర్గం ఎన్నికైన తర్వాత చేపట్టిన మొదటి అధికారిక కార్యక్రమం ఇదే కావడం విశేషం. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రస్తుత పంచాయతీ భవనం పాతది కావడంతో పాటు, ముఖ్యమైన రికార్డులను భద్రపరుచుకోవడానికి తగినన్ని స్టోర్ రూమ్‌లు లేక సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.



**- పాలన సౌలభ్యం కోసం కచ్చితమైన ప్రణాళిక**

భవిష్యత్తు అవసరాలను మరియు పాలన సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ అదనపు గదుల నిర్మాణాన్ని చేపట్టినట్లు సర్పంచ్ వివరించారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా తమ పాలకవర్గం అంకితభావంతో పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కొత్త గదుల నిర్మాణంతో పంచాయతీ కార్యకలాపాలు మరింత మెరుగుపడతాయని గ్రామస్తులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయినాథ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు, వివిధ వార్డుల సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులందరికీ కేంద్ర ప్రభుత్వపు రిజిస్ట్రేషన్ తప్పనిసరి..

**– రైతు రిజిస్ట్రేషన్ ఐడితోనే వ్యవసాయ పథకాల ప్రయోజనాలు**

**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే వ్యవసాయ పథకాల లబ్ధిని సులభతరంగా రైతులు పొందేందుకు... రైతు రిజిస్ట్రేషన్(ఫార్వర్డ్ ఐడి) తప్పనిసరని. వ్యవసాయ అధికారులు అన్నారు. రైతు నేస్తం వీడియో సమావేశంను తెలంగాణ వ్యవసాయ శాఖ మంగళవారం నిర్వహించింది. వీడియో కార్యక్రమంను అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో అధికారులు, రైతులు వీక్షి ంచారు. రైతు రిజిస్ట్రేషన్ ఐడితో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి(పీఎం కిసాన్)ద్వారా రైతులకు అందించే ఆర్థిక సహాయం, రైతు భీమా, రుణాలు, సబ్సిడీలు ఇతరత్రా ప్రభుత్వ ప్రయోజనాలు. రైతుల బ్యాంక్ అకౌంట్కు నేరుగా జామైతాయని



తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రిజిస్ట్రేషన్లకు ఆధార్ కార్డు, భూమి వివరాలతో కూడిన పత్రాలతో ఆధార్ కార్డుకు లింక్యైన మొబైల్ నెంబర్ను మీ సేవ కేంద్రాల్లో గాని రైతు వేదికలోని వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయంలో నమోదు చేయించుకొని. రిజిస్ట్రేషన్ ఐడి పొందాలని. వ్యవసాయ డైరెక్టర్లు పేర్కొన్నారని. అధికారులు అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అశ్వరావుపేట డివిజన్ సహాయ సంచాలకులు రవికుమార్, ఏఓ అనూష, ఏఈఓ ప్రశాంత్, రైతులు ఉన్నారు.

## ఉద్యోగులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలి...

**- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు, నగదు అందజేసిన డిఎం....**

**సత్తుపల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త:**



ఉద్యోగులు విధి నిర్వహణలో ఇష్టంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత స్పష్టం చేశారు. సత్తుపల్లి డిపో గ్యారేజ్ నందు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలతో పాటు నగదును మంగళవారం ఆమె అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి డిఎం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంస్థ అభివృద్ధికి అంకితభావంతో పని చేసి గుర్తింపు తెచ్చుకునే విధంగా ప్రయత్నం చేయాలని ఆమె సూచించారు. ఉద్యోగులు కష్టపడి కాకుండా ఇష్టంతో పనిచేయాలని ఆమె సూచించారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ ఎక్కువ ఆదాయం తెచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె ఉద్యోగులకు సూచించారు. సత్తుపల్లి డిపోలో నవంబర్ 2025లో అత్యధిక ఆదాయం, అత్యధిక కే ఎం పి ఎల్ తెచ్చిన వారిని ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి నగదు పురస్కారంతోపాటు ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది అని అన్నారు. అత్యధిక ఆదాయం తెచ్చిన వారిలో ఎక్స్ప్రెస్ విభాగమునందు డి యాదగిరి, ఎం నరేంద్ర, కే సైదులు. పల్లె వెలుగు విభాగం లో టీ.గోపి, టి.వి. రావు, పి. వి.సుబ్బారావు, డ్రైవర్ విభాగంలో వి.వి. రమణ, పి. రాజేష్, ఎస్వి రావు లు కాగా. వీరితోపాటు అత్యధిక ఆయిల్ సేవ్ చేసిన డ్రైవరులు వి హనుమంతరావు, కే నరేష్ లను ఈ సందర్భంగా అభినందించి ప్రశంస పత్రాలను డిఎం సునీత అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, వెల్ఫేర్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి, ఏడీసీలు పి .అప్పారావు, బాల రావు, బాలస్వామి, కృష్ణారెడ్డి, కాంతారావు, కుద్దూస్, కిరణ్ బాబు వెంకటయ్య, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో దుకాణ సముదాయాల టెండర్లు పూర్తి...

**సత్తుపల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త:**
సత్తుపల్లిమండల ప్రజా పరిషత్ కార్యాలయ నందు గల (5)షాపులకు గాను ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, ఆధ్వర్యంలో సూపరింటెంట్ శ్రీనివాసరావు ఓపెన్ టెండర్ల ప్రక్రియ నిర్వహణ కార్యక్రమం పూర్తి చేశారు. మొత్తం 26 మంది టెండర్ దారులు పాల్గొనగాటెండర్స్ (ఓపెన్) తెరవగా అందు అధికముగా అద్దె చెల్లింపునకు టెండరు కోడు చేసిన టెండరుదారు లకు అట్టి షాపులను కేటాయించనైనది. షాపువారిగా కేటాయించిన వారి వివరాలు ఈక్రింది విధముగా ఉన్నాయి. 1. నెంబర్ షాపు బీ.చంద్రశేఖర్ రెడ్డి 2. నెంబర్ షాపు ఎస్డి.షర్మిన తబస్సుం 3. నెంబర్ షాపుఎస్.కె.సుభాని 4. నెంబర్ షాపు పి. జ్ఞాన సాయి 5. నెంబర్ షాపు పి.జ్ఞాన సాయి లు అధిక టెండర్ ధరలు కోట్ చేసి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జోత్స్న దేవి టెండర్ దారులు హాజరయ్యారు..



## ఘనంగా ముక్కోటి ఏకాదశి పర్వదినోత్సవ వేడుకలు

*నేలకొండపల్లి, డిసెంబర్ 30(ప్రభాతవార్త):*

ముక్కోటి ఏకాదశి పర్వదినాను పురస్కరించుకుని మంగళవారం నేలకొండపల్లి లోని వివిధ వైష్ణవ, శైవ దేవాలయాలయాలలో ఘనంగా ముక్కోటి పర్వదినోత్స వం వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆయా దేవాలయాల్లో భక్తులు విశేష పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచి భక్తులు దేవాలయాలకు చేరుకుని పూజలు నిర్వహించారు. స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం, శ్రీరాజగోపాలస్వామి దేవాలయం, శ్రీభీమేశ్వరస్వామి దేవాలయం, శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం, శ్రీభక్తరామదాసు ధ్యాన మందిరంలలో భక్తులు పూజలు చేసారు. శ్రీవెంకటేశ్వరస్వామి దేవతా ఉత్స వమూర్తులతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్షి ్మ, శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ కనమర్లపూడి రమేష్, దేవాదాయశాఖ జూనియర్ అసిస్టెంట్ లక్షి ్మకళ్యాణి, ఆయా దేవాలయాల అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, రామానుజాచార్యులు, సొమిత రమేష్, స్థానిక గ్రామ ప్రముఖులు వంగవీటి నాగేశ్వరావు, రాయపూడి నవీన్, బొడ్డు బొందయ్య, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, సామాల కోటేశ్వరరావు, గెల్లా వెంకటేశ్వరరావు, గెల్లా కృష్ణారావు, గెల్లారామ్మోహన్ రావు, గుండా బ్రహ్మం, రాజపుత్ర సత్యనారాయణ సింగ్, రాజపుత్ర శ్రీనివాస్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, మంగాపురం తండా గ్రామం నందు గల శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆగ్రామ సర్పంచ్ ధీరావత్ అశోకరాణి, రాధాకృష్ణ దంపతులు పూజలు చేశారు. అంతేకాక,రాజేశ్వరపురం గ్రామంలోని దేవాలయం నందు జరిగిన ముక్కోటి పర్వదిన వేడుకలలో ఆ గ్రామ సర్పంచ్ దండా రంగయ్య, ఉపసర్పంచ్ రాసాల నవీన్, గ్రామ పెద్దలు బొనగిరి కిరణ్ తదితరులు పూజలు చేశారు. ఆయా దేవాలయాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు మండల ఏవో యం.రాధ వెల్లడి

*నేలకొండపల్లి, డిసెంబర్ 30 (ప్రభాతవార్త):*

యూరియా కోసం రైతులు ఆందోళన చెందనవసరం లేదని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ వెల్లడించారు. మంగళవారం మండలం లోని వివిధ సొసైటీలలో రైతులకు పంపిణీ చేసిన యూరియాను ఆమె పరిశీలించారు. నేలకొండపల్లి లోని గ్రోమోర్ కేంద్రం వద్ద రైతులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఉన్న వారికి పంపిణీ చేయాలని నిర్వాహకులకు ఆమె చెప్పారు. రైతుల వద్ద నుంచి జిరాక్స్ లను సేకరించి వీరందరికి యూరియా ఇవ్వాలని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా మండల ఏవో యం.రాధ మాట్లాడుతూ మంగళవారం మండలం లోని 9 కేంద్రాలలో 2,600 యూరియా కట్టలను పంపిణీ చేసినట్లు చెప్పారు. రైతాంగంకు యూరియా కొరత లేకుండా ఉండేందుకు మరో 250 మెట్రిక్ టన్నుల యూరియా కోసం ఇండెంట్ పంపినట్లు చెప్పారు. రైతులు ఆందోళన చెందకుండా వరస క్రమంలో తీసుకోవాలని ఆమె చెప్పారు. యాప్ సాంకేతిక కారణాల వలన నిలిచిపోవటంతో రైతులకు ఇబ్బందులు లేకుండా పాత పద్ధతి లో పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బుధవారం నేలకొండపల్లి సొసైటీలో 400 యూరియా బస్తాలు రైతులకు అందించనున్నట్లు ఆమె చెప్పారు. పంపిణీ వలన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సర్పంచ్ గెలిచింది... మొక్కులు చెల్లించుకున్నారు

*నేలకొండపల్లి, డిసెంబర్ 30 (ప్రభాతవార్త):*

సర్పంచ్ గెలిస్తే...మొక్కులు చెల్లించుకుంటామని కొరట్లగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు మొక్కుకున్నారు. కొరట్లగూడెం గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ గా కొత్తపల్లి త్రివేణి విజయం సాధించటంతో మంగళవారం గ్రామ లోని శ్రీఆంజనేయస్వామి దేవాలయం నందు మొక్కులు చెల్లించుకున్నారు. కొరట్లగూడెం లో కాంగ్రెస్ అభ్యర్థి కొత్తపల్లి త్రివేణి సర్పంచ్ గా గెలిపిస్తే తాము 101 కొబ్బరికాయలు కొడతామని కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు స్థానిక శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో మొక్కుకున్నారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ గా కొత్తపల్లి త్రివేణి విజయం సాధించింది. దీంతో కాంగ్రెస్ నాయకులు అనుకున్నట్లుగా మొక్కులు చెల్లించారు. స్వామి వారికి అభిషేకాలు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొరట్లగూడెం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి త్రివేణి, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి సబ్బయ్య, బాజా శ్రీనివాసరావు, షేక్ మైబు, సైదా, నజీర్, లాలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## నూతి సత్యనారాయణను కలిసిన వనమా హరిబాబు

*వైరా రూరల్ డిసెంబర్ 30 (ప్రభాతవార్త*

ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని గొల్లపూడి పులిగొండ లక్షి ్మనరసింహస్వామి దేవాలయం వద్దకు విచ్చేసిన డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణను మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన వనమా హరిబాబు మర్యాదపూర్వకంగా కలసి ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పులిగొండ లక్షి ్మనరసి ంహస్వామి దేవాలయం చుట్టుపక్కల ప్రాంతాలైన పాలడుగు గొల్లపూడి గన్నవరం రాపల్లి గ్రామాల్లో గల పేదవారిని గుర్తించి దేవాలయం దగ్గర అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తే ఒక నూతన గ్రామం ఏర్పడి ఆలయ అభివృద్ధికి తోడ్పడుతుందని, ఈ దేవాలయం చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న పేదవారిని దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమానికి శ్రీకారంచుట్టాలనితెలియజేశారు. డిసిసిఅధ్యక్షులునూతిసత్యనారాయణ సానుకూలంగా స్పందించి తప్పకుండా ఇట్టి విషయాన్ని నాపై నాయకులకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు.






## సింగరేణి గ్రామ పంచాయతీకి బాడీ ఫ్రీజర్ బాక్స్ వితర దాతలను సన్మానించిన పాలకవర్గం

*కారేపల్లి : డిసెంబర్ 30 (ప్రభాతవార్త*



మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన రగులుచున్న అగ్ని మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డేవిడ్ పాల్‌మేరీ దంపతులు బాడీ ఫ్రీజర్ బాక్స్ ను తన సొంత ఖర్చుతో మంగళవారం కారేపల్లి గ్రామపంచాయతీకి వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా కారేపల్లి పాలక వర్గం సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ), ఉప సర్పంచ్, వార్డు సభ్యులు!!డేవిడ్ పాల్ దంపతులను ఘనంగా సత్కరించారు. బాడీ ఫ్రీజర్ లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నామని, దాతలు సకాలంలో స్పందించినందుకు గ్రామస్తులు సైతం కృతజ్ఞతలు తెలిపారు.

## ఏన్కూరులో యూరియా కోసం .రైతులు బారులు

*ఏన్కూరు,డిసెంబర్ 30, (ప్రభాతవార్త :*

ఆరు గాలం శ్రమించే రైతన్నకు యూరియా సకాలంలో లభించక అవస్థలు ప డుతున్నారు. యూరియా కోసం రైతులు తెల్లవారు జాము నుంచే బారులు తీరారు. మండల కేంద్రమైన ఏనుకూరులోని సొసైటీ కార్యాలయం వద్ద రైతు లు యూరియా కోసం పడి గాపులు కాశారు. ప్రాథమిక సహకార సంఘానికి యూరియా బస్తాలు రావడంతో వివిధ గ్రామానికి చెందిన రైతులు పెద్ద మొ త్తంలో వచ్చి వరుసలో నిలబడ్డారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్లో మొక్క జొ న్నకు..వరి..దుక్కి దున్ని సిద్ధంగా ఉన్న రైతులకు యూరియా ఎంతో అవస రం. రైతుల అవసరాలకు తగ్గట్టుగా యూరియా స్టాకు లేకపోవడం..ఉన్న స్టా కును వచ్చిన రైతులకు పంపిణీ చేసే కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది అంద జేసే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. రైతులు పెద్ద ఎత్తున తరలి రావడం తో ఎలాంటి అలజడి లేకుండా పోలీస్ పహారా మధ్య రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఇట్టి విషయంపై మండల వ్యవసాయ శాఖ అధికారి నరసిం హారావును వివరణ కోరగా..ఏన్కూరు మండలంలో యూరియా నిల్వలు పి ఎసిఎస్ మరియు ప్రైవేట్ డీలర్లు వద్ద సమృద్ధిగా ఉన్నాయని ప్రస్తుత యా సంగి పంట కాలానికి రైతులు ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదు అ ని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రైతులందరికీ యూరియా పంపిణీ చేయబ డుతుందని ఆయన పేర్కొన్నారు.



# ఉత్తరద్వారం ద్వారా పర్ణశాల రామయ్య దర్శనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త

దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ఉత్తర ద్వారం ద్వారా స్వామివారు మంగళవారం ఉదయం దర్శనమిచ్చారు శ్రీ వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారుజామున 5 గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి వారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవ ఆరాధన తరువాత రెండు గంటలకు మూలవరులకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ దంపతులు సమర్పించిన పట్టు వస్త్రాలతో స్వామివారికి అలంకరణ సేవ కాలం 15వ పాసుర విన్నపం ఆరగింపు తదితర కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం ఉదయం ఐదు గంటలకు ఉత్తర ద్వారంలో అలంకరించిన స్టేజిపై స్వామి వారిని



కూర్చుండబెట్టారు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కోసం అనేకమంది భక్తులు పర్ణశాల దేవాలయానికి చేరుకొని ఉత్తర ద్వారంలో దర్శనమిస్తున్న స్వామి వారిని దర్శించుకున్నారు జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నినాదాలతో ఆ ప్రాంతం మారు మ్రోగింది తదుపరి తీర్థ ప్రసాద వినియోగం తిరువీధి సేవను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్ రామ్ సిఐ వెంకటప్పయ్య పలువురు రెవెన్యూ అధికారులు పంచాయతీరాజ్ అధికారులు ఇరిగేషన్ అధికారులు దేవాలయ అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# జర్మన్ భాష శిక్షణ, ఉద్యోగం కోసం నర్సులు దరఖాస్తులు చేసుకోవాలి

**జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్**

ఖమ్మం డిసెంబర్ 30, ప్రభాత వార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక, ఉపాధి, శిక్షణ కర్మాగారాల శాఖ క్రింద రిజిస్టర్ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ఆధ్వర్యంలో అర్హత కలిగిన నర్సులకు ఉచితంగా జర్మన్ భాష శిక్షణ అందించి, జర్మనీలో పేరొందిన ఆసుపత్రుల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించుట కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జర్మన్ భాషా శిక్షణ, ఎన్రోల్మెంట్ ప్రోగ్రాం కోసం దరఖాస్తు చేసుకోవాలని, బిఎస్సి లేదా జిఎన్ఎమ్ కోర్సు చేసి ఉండి 22 నుండి 38 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉన్నవారు, కనీసం ఒక సంవత్సరం క్లినికల్ పనిచేసిన అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బి1 స్థాయివరకు భాషా శిక్షణ అందించి, విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత జర్మనీలో స్టాఫ్ నర్స్ గా పనిచేసే అవకాశం ఉంటుందని, నెలకు సుమారు 2.5 లక్షల నుండి 3 లక్షల వరకు ఆకర్షణీయమైన వేతన ప్యాకేజీ ఉంటుందని, ఇతర వివరాలకు, నమోదు కోసం 9440051581నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు శృతి మించొద్దు



**ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ... డిసెంబర్ 31 రాత్రి జాతీయ రహదారి, ప్రధాన రహదారులపై వేడుకలు నిషేధించబడ్డాయని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనాలను నడపవద్దని, మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై తల్లిదండ్రులను క్షోభకు గురిచేయవద్దన్నారు. మద్యం దుకాణదారులు నిర్ణీత సమయం వరకే విక్రయాలు చేయాలన్నారు. అర్ధరాత్రి గుంపులు గుంపులుగా తిరుగుతూ.. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకునేలా స్నేహపూర్వక వాతావరణంలో శుభాకాంక్షలు తెలుపుకోవాలని విద్యార్థులు, యువతకు సూచించారు. మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్ ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపడతాయని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ట్రాఫిక్, టాస్క్ ఫోర్స్, షీ టీమ్స్, పెట్రోలింగ్ బృందాలు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తాయని తెలిపారు. డీజేలకు అనుమతి లేదని, బాణసంచా కాల్చడంపై నిషేధం ఉంటుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు చేపడతామని, డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. బార్లు, వైన్ షాపులు నిర్దేశిత సమయానికి మూసివేయాలని, మైనర్లకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రెస్టారెంట్లు, షాపుల పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. అసభ్యకర డాన్స్ కార్యక్రమాలు నిర్వహించరాదని హెచ్చరించారు. డ్రంకెన్ అండ్ డ్రైవింగ్ పరీక్షలు కట్టుదిట్టంగా అమలు చేస్తామని, మైనర్లకు వాహనాలు ఇచ్చే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్ధరాత్రి యువకులు నిర్లక్ష్యంగా అధిక వేగంతో వాహనాలు నడపకుండా, బైక్ రేసులు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు కొనసాగుతుందన్నారు.



# నిబంధనల ప్రకారం సర్వే పనులను జనవరి 15 లోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రజల దరఖాస్తులను అనవసరంగా తిరస్కరించ వద్దుభూ సర్వే పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, డిసెంబర్ 30, ప్రభాతవార్త:

నిబంధనల ప్రకారం సర్వే పనులను జనవరి 15 వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భూ సర్వే పనులపై మండలాల వారీగా సమీక్షి ంచి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..!!భూ సేకరణ పూర్తి చేయడంలో సర్వే శాఖ కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజలు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు అన్ని సైతం సర్వే సరిగ్గా చేయడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. మండలాల వారీగా సర్వేయర్ పని తీరుపై సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి రెగ్యులర్ గా రివ్యూ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు అందించిన దరఖాస్తులలో అధికంగా తిరస్కరించడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దరఖాస్తులను తిరస్కరించే సమయంలో తప్పనిసరిగా కారణాలు ఉండాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సర్వేకు సంబంధించి మండలాలకు వచ్చిన పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. చిన్న, చిన్న కారణాలకు ప్రజలు అందించిన దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. మండలాల్లో పెండింగ్ ఉన్న భూ సర్వే పనులు జనవరి 15 వరకు నిబంధనల వరకు ప్రకారం పూర్తి చేయాలని, ప్రస్తుతం భూ భారతిలో ఉన్న ప్రభుత్వ భూమి ఫీల్డ్ పొజిషన్ డి మార్క్ చేసి ఎంత అందుబాటులో ఉందో వివరాలు కూడా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి మండలంలో ప్రభుత్వ భూమి అధికంగా ఉన్న 5!! సర్వే నెంబర్లను తీసుకొని డి మార్క్ చేసి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి పరిధి, విస్తీర్ణం, ఆక్రమణలకు గురైన భూమి, ఎంత ఆక్రమణకు గురైంది వాటి వివరాలతో!! జనవరి లోగా సమగ్ర నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు.!! ఈ సమావేశంలో ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, మండల సర్వేయర్లు, సంబంధి!!తఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సవాలకు భారీగా తరలి రావాలి

చుంచుపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:



సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సవాలకు చుంచుపల్లి మండలం నుండి భారీగా తరలి రావాలని జిల్లా కార్యదర్శి ఎస్. కె .సాబీర్ పాషా పిలుపునిచ్చారు. కొత్తగూడెం పట్టణంలో గల సిపిఐ జిల్లా కార్యాలయం "శేషగిరిభవన్"లో సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల విస్తృత జనరల్ బాడీ సమావేశం మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ... కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల చరిత్ర కార్మిక, కర్షక, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల పోరాటాలతో ముడిపడి ఉందని, ఖమ్మంలో జనవరి 18న జరిగే సిపిఐ వందేళ్ల బహిరంగ సభకు చుంచుపల్లి మండలం నుండి భారీగా తరలిరావాలని ఆయన కోరుతూ ,ప్రతి కమ్యూనిస్టు కుటుంబం వందేళ్ల ఉత్సవాల్లో పాలు పాలుపంచుకోవాలన్నారు. వందేళ్ల ఉత్సవాల ప్రచారంలో భాగంగా ఈ నెల 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాతా ద్వారా సిపిఐ పోరాట చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన వారికి సూచిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ముందుండి పోరాడుతుందన్నారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## సర్పంచుల చురుకుదనం..

**గ్రామ అభివృద్ధి పై ఆశలు..!**

**ప్రమాణ స్వీకారంతోనే ప్రధమ పౌరుల దూకుడు.**

**గ్రామాలలో నూతన ఉత్సాహం.**

*ఏన్కూరు,డిసెంబర్ 30, ప్రభాతవార్త :*

గ్రామపంచాయతీ ఎన్నికలలో నూతనంగా సర్పంచులు తీరు గ్రామ ప్రజల్లో ఆ శల బీజాన్ని నాటుతోంది.పదవి ప్రమాణం స్వీకారం చేసిన రోజు నుంచే చురుకైన పని తీరుతో ముందుకు సాగుతున్న సర్పంచులు. .గ్రామాలలో కొత్త నూతన ఉత్సాహాన్ని తీసుకొస్తున్నారు.అయితే ఈ ఉత్సాహం..ఈ జోరు ఐ దేళ్లపాటు కొనసాగుతుందా..అనే అంశంపై గ్రామాలలో విస్తృతంగా చర్చ జ రుగుతోంది.పదవిలోకి వచ్చిన తొలిరోజు నుంచే తాము చేసిన ప్రతి చిన్న ప నిని..తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని వాట్సప్..స్టేటస్ లు..సోషల్ మీడియా వేది కల ద్వారా ప్రజలకు చేరవేస్తూ సర్పంచులు చురుకుదనాన్ని ప్రదర్శిస్తున్నారు. పారిశుద్ధం..త్రాగునీరు..రోడ్లు..వీధి దీపాలు..వంటి మౌలిక వసతులపై ప్ర త్యేక దృష్టి పెట్టడం..గ్రామస్తులతో నేరుగా మాట్లాడటం ద్వారా సమస్యలు తె లుసుకోవడం వంటి చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి.అయితే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుంటే.. ప్రారంభంలో కనిపించే ఈ ఉత్సా హం కొద్ది కాలానికి తగ్గిపోతుందేమో..అన్న అనుమానాలు కూడా ప్రజల్లో వ్య క్తమవుతున్నాయి.పదవి ప్రారంభంలోచూపిన చొరవ..జవాబుదారీ తనము.. పారిదర్శకత ఐదు సంవత్సరాల పదవీ కాలం మొత్తం కొనసాగితేనే గ్రామాల నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.గ్రా మాలలో నెలకొన్న తాగునీటి సమస్యలు..డ్రైనేజీ..ఉపాధి అవకాశాల కొరకు విద్యా వైద్యా సదుపాయాల లోపం వంటి అనేక సమస్యలకు శాశ్వత పరి ష్కారాలు చూపాలని ప్రజలు కోరుతున్నారు.సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడానికే పరిమితం కాకుండా..క్షేత్రస్థాయిలో నిరంతరం పని చేసి గ్రామ అ భివృద్ధికి పాటుపడాలని గ్రామస్తులు నూతన సర్పంచులను కోరుతున్నారు. మొత్తానికి ఇప్పుడున్న ఈ జోష్ ఎన్నికల అనంతరం మొదలైన తాత్కాలిక ఉత్సాహంగా మిగిలిపోతుందా..లేక ఐదేళ్లపాటు కొనసాగి గ్రామాల రూపు రే ఖలను మార్చుతుందా అన్నది కాలమే నిర్ణయించాల్సి ఉంది.ప్రజల ఆశలను నిలబెట్టుకునే బాధ్యత ఇప్పుడు నూతన సర్పంచులపై ఉందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.



## కారేపల్లి నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిఅధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి బానోత్ బాలు నాయక్

*కారేపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవా*

స్తింగరేణి (కారేపల్లి) మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కారేపల్లి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి శ్రీ కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో సీనియర్ జర్నలిస్ట్ దమ్మాలపాటి కృష్ణ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా మూడోసారి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా భీమవరపు శ్రీనివాసరావు (వెలుగు), ప్రధాన కార్యదర్శిగా బానోత్ బాలు నాయక్ (ఆంధ్రప్రభ), కోశాధికారిగా పాలిక శ్రీనివాస్ (సాక్షి ) తో పాటు ఉపాధ్యక్షులుగా ధరావత్ కళ్యాణ్, సహాయ కార్యదర్శిగా కేతిమల్ల సురేష్, గౌరవ అధ్యక్షుడిగా తేల్ల శ్రీనివాసరావు లను సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన ప్రెస్ క్లబ్ గా ఎన్నికైన వారిని తోటి జర్నలిస్టులు ఏపూరి లక్ష్మీ ్మనారాయణ, అనంతారపు వెంకటాచారి, పగడాల నాగేశ్వరరావు, కొండపల్లి వెంకటేశ్వర్లు,,ముక్క వెంకటేశ్వర్లు, కొత్తూరు శ్రీనివాసరావు, బాధవత్ రాము నాయక్ లు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పాలకుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని



## చలి తీవ్రం..

**ఆరోగ్యం జర పదిలం ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి.**

**రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ దాడి..**

**చలితో పెరగనున్న న్యూమోనియా..ఆస్తమా..**

**మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భూక్యా రాములు.**

*ఏన్కూరు,డిసెంబర్ 30, ప్రభాత వార్త :*

రోజురోజుకు చలి పెరుగుతుండడంతో పగటిపూట సాధారణ ఉష్ణోగ్రతలు ప డిపోతుండడంతో రాత్రివేళ అత్యంత కనిష్టఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయ ని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర న్వైద్యాధికారి డాక్టర్ భూక్యా రాములు అన్నారు.ఈ సందర్భంగా భూక్యా రా ములు మాట్లాడుతూ..చల్లటి వాతావరణంలో జలుబు..దగ్గు..గొంతు నొప్పి.. ఫ్లూజ్వరం..ఆయాసం..వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆయన హె చ్చరించారు.ఆస్తమా..అలర్జీ..న్యూమోనియా తదితర శ్వాసకోశ వ్యాధులు ముప్పు పొంచి ఉందని ఆయన అన్నారు.శ్వాసకోశ వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ దాడి చేస్తుందని ఆయన హెచ్చరించారు. తేమశాతం : వాతావరణ మార్పులతో చల్లటి గాలులకు శరీరం తెల్లగా పొడిబారినట్లు మా రుతుంది.పెదవులు పగిలిపోయి ముఖ కాంతి హీనంగా మారుతుంది.అరికా ళ్ళు పగుళ్లు..ఏర్పడతాయి.శరీరంలో తేమ శాతం తగ్గడంతో చర్మ రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తుంటాయని..ముఖంపై పొడి బారి పోవడం..వల్ల పగుళ్లు వ స్తాయని ఆయన వివరించారు.చేతులపై పగుళ్ల మాదిరిగా తెల్లటి గీతలు వ స్తాయంటున్నారు.ఈ తరహా సమస్యలు మధుమేహం రోగులకు వస్తే ఇబ్బం దులు ఉంటాయని..ఇన్ఫెక్షన్ పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. దగ్గు..ఆయాసం : వాతావరణం చల్లగా ఉండడంతో ఖీసీవియర్ అలర్జీ.. బ్రాంకైటీస్ ఖీ బారిన ప డుతున్నారు.వాతావరణం మార్పుతో వైరస్ శక్తివంతం కావడంతో ప్రజలపై దాడి చేస్తుంది.దీంతో దగ్గు..ఆయాసం..గాలి పీల్చుకోవడం వంటి సమస్యల తో బాధపడే వారి సంఖ్య బాగా పెరుగుతుంది.ఐదు రోజుల్లో తగ్గే అలర్జీలు.. జలుబు ప్రస్తుతం వారం నుండి..రెండు వారాలు ఉంటాయని ఆయన తెలి పారు.న్యూమోనియా..ఆస్తమా..వంటి వ్యాధులు కూడా పెరిగే అవకాశం ఉందంటున్నారు.ఆస్తమా ఉంటే అవస్తే :ఆస్తమా.. న్యూమోనియా..సిఓపిడి గుండె వ్యాధులతో బాధపడేవారు చలికా లంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు అంటున్నారు.చల్లటి ప్రదేశంలో తిరిగిన చల్లటి ఆహారం తీసుకున్న..ఏసీ గదిలోఉన్న ఆస్తమా సమస్య పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ అయ్యే ప్రమాదం ఉంది..వైద్యం ఆలస్యం అయితే ఊపిరితిత్తుల్లోకి నీరు చేరుతుంది.దీంతో ఊపిరితిత్తులు ఉబ్బిపోయి..శ్వాస కష్టంగా మారు తుందని ఆయన హెచ్చరించారు.చలికాలంలో దగ్గు..జలుబు వంటి సమస్య లు వస్తే ఆస్తమా..న్యూమోనియా రోగులకు మరింత అసౌకర్యంగా ఉంటుంద ని ఆయన హెచ్చరించారు.ఆస్తమా..న్యూ మోనియాతో బాధపడేవారు మం దులు వాడకపోతే సమస్య తీవ్రంగామారే అవకాశం ఉంటుందని ఆయన హె చ్చరించారు.వేడి చేసిన నీరు త్రాగాలి : శ్వాస కోస..చెవి..ముక్కు..గొంతు సమస్యలు ఉన్నవారు చలికాలంలో జాగ్ర త్తగా ఉండాలి..నీరు వేడి చేసి వడపోసుకొని తాగాలి.. వెచ్చని దుస్తులు ధరిం చాలి..శరీరం పూర్తిగా కవరే అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి..చల్లని పానీయాలు..ఐస్ క్రీములు..తీసుకోవద్దు.గొంతు నొప్పి ఉన్నవారు ప్రతిరోజు రెండుసార్లు వేడి చేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసుకుని వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలి..అలా అయిదారు సార్లు చేయాలి. ఉదయం..సాయంత్రం చే స్తే..గొంతు నొప్పి తగ్గే అవకాశం ఉంది..ఫ్రిజ్ లో పెట్టిన నీరు త్రాగొద్దు..వేడి ఆ హారం తీసుకోవాలి..సమస్యలు ఉన్న వారు వైద్యులను సంప్రదించి వారి సల హాలు పాటించాలి.గుండె జబ్బు బాధితులు జాగ్రత్తగా ఉండాలి..చలి కాలంలో గుండె జబ్బులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని..బ్లాక్స్..పగు ళ్లు ఏర్పడే అవకాశం ఉండడంతో గుండె వైపై చెందే ముప్పి ఉంటుంది. కొన్ని సార్లు ఇన్ఫెక్షన్ వల్ల కూడా రక్తనాళాలు రచ్చర్ అవుతుంటాయి.చలి ఎక్కువ గా ఉంటే వాకింగ్ చేయొద్దు..అధిక బరువు..ఆస్తమా..గుండె జబ్బులు ఉన్న వారు వాకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి..చలికాలంలో స్మోకింగ్ చే యడం మానేయాలి..ఆల్కహాల్ తీసుకుంటే గుండె సమస్యలు వస్తాయి. గుండె..ఊపిరి తిత్తులు..కిడ్నీ బాధితులు అప్రమత్తంగా ఉండాలి. మధుమేహ



రోగులు చల్లటి ప్రదేశంలో పడుకోవద్దు.పొగ మంచు బారిన పడ కుండా ఉండడానికి మాస్కులు ధరించాలి..గోరువెచ్చని నీటితో స్నానం చే యాలి..జలుబు జ్వరం దగ్గు ఉంటే ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకోవాలి..అవ సరమైతే వైద్యుని సంప్రదించాలి.చలిగాలి ఉన్న సమయంలో వృద్ధులు బయ ట తిరగవద్దని ఆయన హెచ్చరించారు.

## హుజురాబాద్ లో స్నేహిత - 2 కార్యక్రమం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర సెకండరీ పాఠశాలలలో స్నేహిత - 2 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జరీనా డాక్టర్ తులసీదాస్ లు మాట్లాడుతూ కిశోర బాలికలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనే అంశాలపై అవగాహన ఉండాలని అన్నారు. బాల్య వివాహాల వల్ల జరుగుతున్న నష్టాలు





తెలుసుకోవాలని, వివాహ కనీస వయస్సు కన్నా ముందు వివాహం చేసుకోరాదని అన్నారు. బాలురు చెడు అలవాట్లకు బానిస కారాదని, వాటిని మొదటి సారే నో చెప్పాలని అన్నారు. పాఠశాలలో ఫిర్యాదుల పెట్టే ఏర్పాటు చేశామని, మీకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అందులో చీటీ వేయాలని, రాసిన వారి విషయాలు రహస్యంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఏసిడిపిఓ ప్రవళిక, ఏఎస్ఐ కమల, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ విజేందర్ రెడ్డి, ఏఈఓ నిఖిల్ కుమార్, హెచ్ఎం సమ్మిరెడ్డి, సూపర్ వైజర్ రమ్య రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సత్యం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

## కమలాపూర్‌లో ముక్కోటి ఏకాదశి వేడుకల సందడి

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మండలంలోని దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ముఖ్యంగా మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచే భక్తుల తాకిడి అధికంగా కనిపించింది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో ఉత్తర ద్వారం తెరవగా, భక్తులు ఉత్తర ద్వారం గుండా క్యూలైన్‌లో నిలబడి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఉదయం నుంచే భక్తుల రాక కొనసాగడంతో



ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. మండలంలోని ఇతర గ్రామాల్లోని దేవాలయాల్లోనూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాల్లో గృహాలన్నీ పండుగ శోభతో ముస్తాబయ్యాయి. ఎక్కడ చూసినా భక్తి వాతావరణం నెలకొనగా, ముక్కోటి ఏకాదశి వేడుకలు భక్తుల ఆనందోత్సాహాల మధ్య సాగాయి. వేడుకల సందర్భంగా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు అన్నదానం, పానీయాలు అందజేయడం జరిగింది. ముక్కోటి ఏకాదశి వేడుకలు సందర్భంగా మండలంలోని దేవాలయాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు, అధికారులు, సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

## గొర్రెలుమేకలకు నట్టల నివారణ మందు పంపిణీ

*తిమ్మాపూర్: ప్రభాత వార్త:*

మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమాన్ని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ నేతృత్వంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఉపసర్పంచ్ కిషోర్, మండల పశువైద్యాధికారి డాక్టర్ మోనిక, వార్డు సభ్యులు గుంటి రామచంద్రం, పోరండ్ల సబ్‌సెంటర్ అధికారి కమలాకర్, గోదెరా కుమార్, పశువైద్య సిబ్బంది, గొర్రెల కాపర్లు కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమం గ్రామంలో పశుసంరక్షణకు మేలు చేసేదిగా మారిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.